# దేవుని నమ్ముచున్నాము

రెండవ పాఠము

## దేవుడు ఏవిధంగా ప్రత్యేకత గలవాడు

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ... 1
గుర్తింపు ... 2
బైబిలు పునాది ... 3
వేదాంతశాస్త్ర వ్యత్యాసము ... 4
ఆగ్స్బర్గ్ కన్ఫెషన్ ... 5
బెల్జిక్ కన్ఫెషన్ ... 5
వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం ... 6
బైబిలు దృష్టికోణములు ... 9
దైవిక స్వతంత్ర శ్రేష్టత ... 9
దైవిక అంతర్ వ్యాప్తి ... 14
సమాకలన ... 17
బైబిలు పునాది ... 17
వేదాంతశాస్త్ర వ్యత్యాసము ... 20
ఆగ్స్బర్గ్ కన్ఫెషన్ ... 20
బెల్జిక్ కన్ఫెషన్ ... 21
వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం ... 22
బైబిలు దృష్టికోణములు ... 22
ఉనికి ... 23
జ్ఞానము ... 24
శక్తి ... 26
పరిశుద్ధత ... 27
న్యాయము ... 29
మంచితనము ... 30
సత్యము ... 32
ముగింపు ... 34



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# దేవుని నమ్ముచున్నాము

రెండవ పాఠము

దేవుడు ఏవిధంగా ప్రత్యేకత గలవాడు

## ఉపోద్ఘాతము

నగరములోనికి వచ్చిన క్రొత్త సంగీతకారుని సంగీతమును వినుటకు తన స్నేహితుని తీసుకొనివెళ్లిన ఒక యౌవనస్తుని గూర్చి ఒకసారి నేను విన్నాను. "అతని సంగీతము నీకు బాగా నచ్చుతుంది," అని అతడు తన స్నేహితునికి భరోసా ఇచ్చాడు.

"అతడు ఎలా ఉంటాడు?" అని స్నేహితుడు అతనిని అడిగాడు.

"ఇప్పటి వరకు నీవు అతని సంగీతము లాంటిది ఎన్నడు వినియుండవు. అతని సంగీత విశేషత నిన్ను ఆశ్చర్యపరుస్తుంది," అని ఆ యౌవ్వనుడు ఉత్సాహముతో జవాబిచ్చాడు.

మనందరికీ ఇలాంటి అనుభవములు ఉంటాయి. మనము మెచ్చుకొను ప్రజలు ఇతరులను పోలియుండు విధానములు ఎల్లప్పుడు ఉన్నాయి గాని, ఈ సామాన్యతలు సాధారణంగా మన దృష్టిని ఆకర్షించవు. చాలాసార్లు, మనము వారిని దేని విషయములో మెచ్చుకుంటామో అదే వారిని ఇతరుల నుండి ప్రత్యేకింపబడినవారిగా చేస్తుంది. మరియు అనేక విధాలుగా, దేవుని విషయములో ఇదే నిజమైయున్నది. దేవుడు ఏమైయున్నాడో మరియు ఆయన ఏమి చేస్తున్నాడో అను వాటి నిమిత్తము ప్రతి నమ్మకమైన క్రీస్తు అనుచరుడు దేవుని ఘనపరుస్తాడు మరియు ఆరాధిస్తాడు. అయితే దేవుడు తాను సృష్టించిన సమస్తము నుండి ఎంత మహిమకరమైన వ్యత్యాసము కలిగియున్నాడో అను విషయము మనలను ఆశ్చర్యపరచి మన ఆత్మలను ఉత్తేజపరుస్తుంది.

క్రమబద్ధ వేదాంతశాస్త్రములో దేవుని సిద్ధాంతము లేక దేవుని గూర్చిన వేదాంతశాస్త్రమును అధ్యయనము చేయుటకు ప్రత్యేకించబడిన మన పాఠ్యక్రమమైన, *దేవుని నమ్ముచున్నాను*లో ఇది రెండవ పాఠము. మరియు ఈ పాఠమునకు "దేవుడు ఏవిధంగా ప్రత్యేకత గలవాడు" అని పేరు పెట్టాము. ఈ పాఠంలో, వేదాంతవేత్తలు దేవుని వ్యాప్తి చెందలేని గుణములు అని తరచుగా పిలచు అంశము మీద, అనగా దేవుడు ఆయన సృష్టికి భిన్నముగా కలిగియున్న మహిమకరమైన ప్రత్యేకత మీద దృష్టి పెట్టుదాము.

మునుపటి పాఠంలో, మనము దైవిక గుణములను నిర్వచించాము:

> పలు రకముల చారిత్రిక వ్యక్తీకరణములలో బయలుపరచబడిన దేవుని సారము యొక్క పరిపూర్ణతలు.

దేవుని గుణములు అనగా ఆయనను దేవునిగా చేయు ఆయన సారములోని లక్షణములు.

వేదాంతవేత్తలు ముఖ్యముగా రెండు రకముల దేవుని గుణములను గూర్చి మాట్లాడారని మనము చూశాము. ఆయన వ్యాప్తిచెందు గుణములు అనగా, సృష్టి కొంత వరకు పంచుకొనగల దేవుని సారములోని గుణములు. ఆయన వ్యాప్తిచెందలేని గుణములు అనగా సృష్టి ఏ మాత్రమును పంచుకోలేని ఆయన సారములోని గుణములు. ఈ పాఠంలో, మనము రెండవ రకమైన, దేవుని వ్యాప్తిచెందని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు దర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

గుణముల మీద — ఆయన సృష్టి నుండి ఆయన ఏ విధముగా అద్భుతకరమైన భిన్నత్వము కలిగియున్నాడు — దృష్టి ఉంచుదాము.

> దేవుడు ఎవరు మరియు లేఖనము దేవుని గూర్చి మనకు ఏమి బయలుపరుస్తుంది – వీటిని ప్రజలు దేవుని గుణములు అని పిలుస్తారు – అను విషయమును గూర్చి మనము మాట్లడునప్పుడు, ప్రజలు వాటిని వ్యాప్తిచెందు, అనగా మనలను పోలియున్న, లేక వ్యాప్తి చెందలేని, అనగా దేవుని మనకు ఎంతో భిన్నముగా ఉన్న విషయములుగా విభజిస్తారు... ఈ విభజన ఎందుకు ముఖ్యమైనది? ఇది దేవుడు ఎవరో — దేవుడు విశేషమైనవాడు — అర్థము చేసుకొనుటలో మనకు సహాయపడుతుంది కాబట్టి ఇది ప్రాముఖ్యమైనది... ఒకవేళ మనము లోకమును గూర్చి "అనుత్పన్నస్థితి"గా ఆలోచన చేస్తే, దేవుడు తనను తాను ఉనికిలో ఉంచుకొనుట ద్వారానే ఉనికిలో ఉన్నాడు. మరొక మాటలో, ఆయన దేని మీద ఆధారపడడు: అయితే, మనము మన ఉనికి కొరకు ఆయన మీద ఆధారపడియున్నాము — మరియు మనము దేవునికి చాలా వేరుగా ఉన్నామని ఇలాంటి విషయము మనకు తెలియజేస్తుంది. కాబట్టి, వ్యాప్తి చెందు మరియు వ్యాప్తి చెందని గుణముల మధ్య వ్యత్యాసము దేవుడు ఎవరో గ్రహించుటలో మనకు సహాయం చేస్తుంది, అంతమాత్రమేగాక దేవుడు దేవుడై ఎలా ఉన్నాడో మరియు మనము ఆ విధంగా ఎందుకు లేమో కూడా గ్రహించుటలో సహాయపడుతుంది.
>
> — విన్సెంట్ బకొటే, Ph.D.

ఆయన సృష్టి నుండి దేవుడు ఏ విధంగా వేరుగా ఉన్నాడో బయలుపరచు మన ఈ పాఠం రెండు ముఖ్య భాగములుగా విభజించబడినది. మొదటిగా, గుర్తింపు ప్రక్రియను మనము చూద్దాము, అనగా దేవుని వ్యాప్తిచెందని గుణములను మనము ఎలా గుర్తించాలి మరియు నిర్వచించాలి. మరియు రెండవదిగా, సమాకలన ప్రక్రియను మనము చూద్దాము, అనగా ఈ దైవిక గుణములను గూర్చిన మన నమ్మకములను దేవుని ఇతర పూర్ణతల అవగాహనతో ఎలా సమాకలనం చేయాలి. దేవుని యొక్క వ్యాప్తి చెందని పూర్ణతల యొక్క గుర్తింపుతో ఆరంభిద్దాము.

## గుర్తింపు

ఈ దైవిక గుణముల యొక్క గుర్తింపును గూర్చి చర్చించుటకు అనేక మార్గములున్నాయి. అయితే సమయము పరిమితముగా ఉన్నందువలన, మూడు ముఖ్యమైన విషయములను మాత్రమే మనము చూద్దాము. మొదటిగా, ఈ లక్ష్యమును సాధించుటకు బైబిలు పునాదిని చూద్దాము. రెండవదిగా, ఈ విషయములను గూర్చి ఇవాంజెలికల్ క్రైస్తవుల మధ్య ఉన్న వేదాంతశాస్త్ర వ్యత్యాసమును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చూద్దాము. మరియు మూడవదిగా, దేవుని వ్యాప్తిచెందని గుణములను నిర్వచించుచుండగా మనము దృష్టిలో ఉంచుకొనవలసిన బైబిలు దృష్టికోణముల యొక్క వైశాల్యము మీద దృష్టిపెడదాము. ఈ దైవిక పూర్ణతలను గుర్తించుటకు బైబిలు పునాదిని మొదట చూద్దాము.

## బైబిలు పునాది

దేవుని ఉనికి యొక్క లక్షణములకు మరియు ఆయన సృష్టి యొక్క లక్షణములకు మధ్య ఉన్న వ్యత్యాసమును మనము చూసినప్పుడు, సాధారణ ప్రత్యక్షత దేవుని వ్యాప్తి చెందని గుణములను గూర్చి అనేక మెళకువలను మనకు ఇస్తుంది. మధ్యకాలిక ఛాత్రవాదులు ఈ ప్రణాళికను *"వయ నెగపియోనిస్,"* లేదా "నిరాకరణ మార్గము" అని పిలచారు. కాని, మనము ముందు చూసినట్లుగా, సాధారణ ప్రత్యక్షతను సమీక్షించుచుండగా మార్గదర్శకమునిచ్చుటకు దేవుడు చరిత్ర యందంతట ఆయన ప్రజలకు విశేష ప్రత్యక్షతనిచ్చాడు. మరియు నేటి క్రీస్తు అనుచరులముగా, ఈ విషయములను గూర్చిన నమ్మకములను బైబిలు బోధ అను పునాది మీద ఆధారితము చేయుటకు మనము వీలైనంత కృషి చేయాలని దీని అర్థము.

మన మునుపటి పాఠములలో ప్రస్తావించబడినట్లు, సంఘ పితరుల మరియు మధ్యకాలిక యుగములలో, దేవుని గూర్చిన వేదాంతశాస్త్రము గ్రీకు సంప్రదాయ తత్వవాదములలో ఉన్న దేవుని గూర్చిన అభిప్రాయములతో బహుగా ప్రభావితము చేయబడింది. గ్రీకు తత్వవాదములు దేవుడు స్వతంత్ర శ్రేష్టతగలవాడు కాబట్టి ఆయన చరిత్రతో ఎలాంటి సంబంధము లేకుండా ఉన్నాడని వాదించేవారు. దీని ప్రభావము వలన, క్రైస్తవ వేదాంతవేత్తలు దేవుని యొక్క వ్యాప్తి చెందని గుణములను లేఖనము యొక్క ప్రతి పేజీలోను గుర్తించారు. కాని, ఆధునిక యుగములో, అనేకమంది ప్రభావవంతమైన విమర్శనాత్మక వేదాంతవేత్తలు, మరియు అనేక మంది ఇవాంజెలికల్ క్రైస్తవులు కూడా ఈ గ్రీకు తత్వవాదముల యొక్క ప్రభావము నుండి ప్రక్కకు మళ్లారు. దేవుని యొక్క స్వతంత్ర శ్రేష్టతకు బదులుగా వారు ఆయన యొక్క అంతర్ వ్యాప్తి మీద దృష్టిపెట్టారు — చరిత్రలో ఆయన పాలుపంపులు. మరియు ఈ కారణము చేత, అనేకమంది నిజాయితీగల క్రైస్తవులు కూడా, దేవుని వ్యాప్తి చెందని గుణములు అను సాంప్రదాయిక సిద్ధాంతమును కూడా తిరస్కరించుట సర్వ సాధారణమైపోయింది. ఈ విషయములను గూర్చి సందేహములు ఉండుట వలన, లేఖనములయందంతట ఉన్న దేవుని గూర్చిన సామాన్య దృష్టికోణమును గూర్చి చర్చించుట సహాయకారముగా ఉంటుంది. దేవుడు అసమానమైనవాడు — సరిపోల్చలేనివాడు; సమానులు లేనివాడు; సర్వశ్రేష్టుడు — సత్యమును బైబిలు రచయితలు మరియు పాత్రలు సంబోధించిన విధానము ఇక్కడ మన మనస్సులో ఉంది. ఉదాహరణకు, 1 రాజులు 8:23లో, దేవాలయము యొక్క ప్రతిష్ట దినమున సొలొమోను దేవుని ఈ విధముగా స్తుతించాడు:

> యెహోవా, ఇశ్రాయేలీయుల దేవా, పైనున్న ఆకాశమందైనను క్రిందనున్న భూమియందైనను నీవంటి దేవుడొకడునులేడు (1 రాజులు 8:23).

దేవుని అసమానత్వము ఎనలేనిది అని సొలొమోను చేసిన ప్రకటనను గుర్తించండి. "[యెహోవా] వంటి" దేవుడు "పైన ఆకాశమందుగాని క్రింద భూమి మీదగాని లేడు." ఇలాంటి ప్రకటనలనే మనము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కీర్తనలు 71:19; కీర్తనలు 86:8; మరియు కీర్తనలు 89:6లో మనము చూడవచ్చు. మరియు 2 సమూ. 7:22లో దావీదు ఇలా అంటాడు:

> కాబట్టి దేవా యెహోవా, నీవు అత్యంతమైన ఘనతగలవాడవు, నీవంటి దేవుడొకడును లేడు (2 సమూ. 7:22).

ఇక్కడ మనము చూస్తున్నట్లు, దేవుని యొక్క అసమానత్వము దేవుని యొక్క గుణములను తెలియజేస్తుంది అన్నట్లు దావీదు మాట్లాడాడు. యెహోవా గొప్పవాడు మరియు [ఆయన] వంటి వారు ఎవరును లేరని దావీదు చెప్పాడు. అంతేగాక సార్వభౌముడైన దేవుడు — "దేవా, యెహోవా," లేక హెబ్రీలో *అదోనాయ్ యాహ్వే* (אֲדֹנָי יהוה) —ఎంత గొప్పవాడంటే "ఆయన వంటి [దేవుడు] లేడని" అతడు తెలియజేశాడు. ఈ విధంగా తెలియజేయుట ద్వారా, దేవుని దేవునిగా చేయుటకు దేవుని యొక్క అసమానత్వము ముఖ్యమైనదని దావీదు బయలుపరచాడు. యెషయా 40-46 మరియు యోబు 40-41 వంటి లేఖన భాగములలో కూడా ఇదే మనము చూస్తాము.

ఇవి మరియు ఇలాంటి ఇతర వాక్యభాగములు దేవుని వ్యాప్తి చెందని పూర్ణతల యొక్క శ్రద్ధగల అధ్యయనమును సమర్థించు బైబిలు పునాదులను స్థాపిస్తాయి. దేవుడు ఆయనతో సృష్టితో చేయు పోలికలన్నిటి కంటే ఉన్నతమైనవాడను స్థిరమైన బైబిలు బోధను ఈ వచనములు ప్రతిబింబిస్తాయి. దేవుని గూర్చిన వేదాంతశాస్త్రము యొక్క ఈ కోణము కొన్ని చోట్ల ప్రశ్నించబడు, మరికొన్ని చోట్ల మితము చేయబడు ఈ దినములలో, లేఖనము దేవుని యొక్క అసమానత్వమును బయలుపరుస్తూనే ఉంటుంది. మరియు ఈ అసమానత్వము దేవుడు సృష్టి కంటే ఎంత భిన్నముగా ఉన్నాడు అను విషయమును గూర్చి మనము నేర్చుకొనదగినంత నేర్చుకొనుటకు పిలుపునిస్తుంది.

దేవుని యొక్క వ్యాప్తి చెందని గుణములను గుర్తించుటకు బైబిలు పునాదులను చూశాము కాబట్టి, ఇప్పుడు మనము రెండవ విషయమైన, ఈ విషయములను గూర్చి ఎక్కువ మంది ఇవాంజెలికల్ క్రైస్తవుల మధ్య ఉనికిలో ఉన్న వేదాంతశాస్త్ర వ్యత్యాసమును చూద్దాము.

## వేదాంతశాస్త్ర వ్యత్యాసము

లేఖనములు మనకు దేవుని వ్యాప్తి చెందని గుణముల యొక్క సంపూర్ణ, అధికారిక పట్టికకు కనీసం దగ్గరగా ఉన్న సూచికలను కూడా ఇవ్వవు. బదులుగా, ఈ అంశము మీద బైబిలు బోధనలు, ఇక్కడ అక్కడ, ఈ విధముగా మరియు ఆ విధముగా బైబిలు అంతా చెదిరియున్నాయి. ఈ కారణము చేత, ఈ దైవిక పూర్ణతలను గుర్తించుట బైబిలులోని పలు భాగములలో కనిపించు కొన్ని రూపములు మరియు వర్ణముల నుండి తికమకగా ఉన్న మరకలు కలిగిన గాజు కిటికీని నిర్మించుటను పోలియున్నది. మీరు ఊహించగలుగునట్లు, ఈ రూపములు మరియు రంగులను గుర్తించి వాటిని సమీకరించి వేరుచేయుటకు అనేక క్లిష్టమైన ప్రక్రియలు ఉన్నాయి. కాబట్టి, మనలో ఏకాభిప్రాయములు అనేకము ఉన్నప్పటికీ, ఇవాంజెలికల్ క్రైస్తవులు దేవుని యొక్క వ్యాప్తి చెందని గుణముల యొక్క వేర్వేరు పట్టికలను సృష్టించిన విషయము మనలను ఆశ్చర్యపరచకూడదు.

ఈ వేదాంతశాస్త్ర వ్యత్యాసము యొక్క అవగాహనను మనము అనేక విధాలుగా పొందుకోవచ్చు. కాని మన ప్రయోజనము కొరకు, ప్రొటెస్టెంట్ సంఘము యొక్క వేర్వేరు శాఖలలోని మూడు చారిత్రిక



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రతులను మనము చూద్దాము. మొదటిగా, మనము *ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* ను సమీక్షించుదాము. రెండవదిగా, మనము *బెల్జిక్ కన్ఫెషన్* ను పరిగణించుదాము. మరియు మూడవదిగా, మనము *వెస్ట్మి నిస్టర్ షార్టర్ కేటకిజం*ను చూద్దాము. మొదటిగా 1530లో వ్రాయబడిన *ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* ను చూద్దాము.

## ఆగ్స్బర్గ్ కన్ఫెషన్

మన మునుపటి పాఠంలో, లూథరన్ *ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* యొక్క మొదటి వ్యాసము దేవుని గుణములను ఈ క్రింది విధముగా క్రోడీకరించిన విధానమును మనము గుర్తించాము.

> పిలువబడిన మరియు దేవుడైయున్న దైవిక సారము ఒకటి కలదు: నిత్యమైన, శరీరము లేని, భాగములు లేని, అమితమైన శక్తి, జ్ఞానము మరియు మంచితనముగలవాడు.

ఈ వ్యాసము ఆరు దైవిక పూర్ణతలను గూర్చి మాట్లాడుతున్నట్టు మనము చూడవచ్చు. ఇది అతిగా సరళీకృతము చేయబడినదైనప్పటికీ, శక్తి, జ్ఞానము, మరియు మంచితనము అను పదములను దేవుని యొక్క వ్యాప్తిచెందు గుణములతో అనుసంధానపరచుట సర్వసాధారణమైపోయింది. ఈ గుణములను ఆయన సృష్టి, ముఖ్యముగా మానవజాతి, సృష్టములుగా పంచుకుంటాయి. మరియు నిత్యమైన, శరీరము లేని, భాగములు లేని మరియు అమితమైన అను పదములు దేవుని యొక్క వ్యాప్తి చెందని గుణములతో గుర్తించబడుట కూడా సాధారణమైపోయింది. ఈ విధములుగా దేవుడు సృష్టికి భిన్నముగా ఉన్నాడు.

*ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* లో ఇవ్వబడిన వ్యాప్తిచెందని గుణములను మనస్సులో ఉంచుకొని, 1561లో వ్రాయబడిన పునరుద్ధరణ *బెల్జిక్ కన్ఫెషన్* ను పరిశీలన చేస్తూ ఇవాంజెలికల్ క్రైస్తవుల మధ్య ఉన్న వేదాంతశాస్త్ర వ్యత్యాసమును చూద్దాము.

## బెల్జిక్ కన్ఫెషన్

*బెల్జిక్ కన్ఫెషన్* యొక్క మొదటి వ్యాసములో మనము ఈ మాటలను చదువుతాము:

> మనము దేవుడని పిలచు ఒకే సులువైన ఆత్మీయ జీవము ఉన్నది .... ఆయన నిత్యుడు, ఊహకు అందనివాడు, అదృశ్యమైనవాడు, మార్పులేనివాడు, అమితమైనవాడు, సర్వశక్తిగలవాడు, సర్వ జ్ఞాని, నీతిమంతుడు, మంచివాడు, మరియు సమస్త మేలుల యొక్క ఉప్పొంగు ఊట.

ఇక్కడ మనము చూచునట్లు, యోహాను 4:24లోని యేసు మాటల ఆధారంగా దేవుడు ఆత్మీయ జీవము అని గుర్తించుటతో పాటు, *బెల్జిక్ కన్ఫెషన్* దేవుని పది ఇతర పదములతో వర్ణిస్తుంది. మరొకసారి, ఇది అత్యంత సరళీకృతము చేయబడినదేగాని, చాలా వరకు, వేదాంతవేత్తలు సర్వశక్తిమంతుడు, జ్ఞానముగలవాడు, నీతిమంతుడు మరియు మంచివాడు అనే బిరుదులను వ్యాప్తిచెందు గుణములుగా పరిగణించారు ఎందుకంటే సృష్టములుగా మనము శక్తి, జ్ఞానము మరియు మంచితనమును దేవునితో

పంచుకుంటాము. సులువైన — అనగా దేవుడు భాగములుగా విభజించబడినవాడు కాడు — నిత్యుడు, ఊహకు అందనివాడు — అనగా దేవుని గూర్చి మనము దేనిని కూడా పూర్తిగా అర్థము చేసుకోలేము — అదృశ్యమైనవాడు, మార్పులేనివాడు — లేక మారనివాడు — మరియు అమితమైనవాడు అనే పదములు దేవుని యొక్క వ్యాప్తిచెందని గుణములకు సూచనలుగా పరిగణించబడినవి.

దేవుని గుణములను గుర్తించుటకు సంబంధించిన వేదాంతశాస్త్ర వ్యత్యాసమును గూర్చి మనము చేయుచున్న చర్చలో, *ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* మరియు *బెల్జిక్ కన్ఫెషన్* దేవుని యొక్క వ్యాప్తిచెందని గుణములను గూర్చి మాట్లాడు విధమును మనము చూశాము. కాబట్టి ఇప్పుడు, మన మూడవ ముఖ్యమైన ప్రతియైన 1647లో వ్రాయబడిన ప్యూరిటన్ *వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం*ను పరిశీలన చేద్దాము.

## వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం

*వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం* లోని నాల్గవ ప్రశ్నోత్తరము ఇలా ఉన్నది:

> దేవుడు ఎవరు?

మతోపదేశము ఇచ్చిన జవాబు:

> దేవుడు ఆత్మయైయున్నాడు మరియు ఆయన ఉనికిలో, జ్ఞానములో, శక్తిలో, పరిశుద్ధతలో, న్యాయములో, మంచితనములో, మరియు సత్యములో అమితమైనవాడు, నిత్యుడు, మరియు మార్పులేనివాడు.

దేవునిని ఆత్మ అని వర్ణించిన తరువాత, *షార్టర్ కేటకిజం* పది దైవిక పూర్ణతలను వివరిస్తుంది. మరొకసారి, ఈ విషయములు క్లిష్టమైనవని మనము తరువాత చూస్తాము, కాని ఉనికి, జ్ఞానము, శక్తి, పరిశుద్ధత, న్యాయము, మంచితనము, మరియు సత్యములను గూర్చి వ్యాప్తిచెందు గుణములుగా మాట్లాడుట సాధారణమైన విషయము. మరియు అమితమైన, నిత్యమైన, మరియు మార్పులేని, లేక మార్పుచెందని గుణములను గూర్చి దేవుని యొక్క వ్యాప్తిచెందని గుణములుగా మాట్లాడుట కూడా సర్వసాధారణమైన విషయమే.

దేవుని యొక్క వ్యాప్తిచెందని గుణముల యొక్క ఈ పట్టికలను మనము ప్రక్కప్రక్కన ఉంచినప్పుడు, అవి రెండు ఒకటి కాదని మనము చూడవచ్చు. దేవుడు నిత్యుడు మరియు అమితమైనవాడని మూడు ప్రతులూ ప్రస్తావిస్తాయి. అయితే కేవలం *బెల్జిక్ కన్ఫెషన్* మరియు *షార్టర్ కేటకిజం* మాత్రమే దేవుడు ఆత్మీయ ఉనికి గలవాడని లేక ఆత్మ అని, మరియు దేవుడు మార్పులేనివాడని లేక మార్పుచెందనివాడని ఉద్ఘాటిస్తాయి. కేవలం *ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* మాత్రమే దేవుడు శరీరము లేనివాడని మరియు అదృశ్యుడని తెలియజేస్తుంది. దేవుడు సులువైనవాడని, వ్యాప్తిచెందనివాడని మరియు అదృశ్యుడని *బెల్జిక్ కన్ఫెషన్* మాత్రమే తెలియజేస్తుంది.

దేవుని వ్యాప్తిచెందని గుణములను ఇవాంజెలికల్ క్రైస్తవులు అనేక విధములుగా వ్యక్తపరచారని ఈ పోలికల ద్వారా మనము చూడవచ్చు. అయితే ఎన్ని విశేషమైన భేదములను ఈ పట్టికలు ప్రతిబింబిస్తాయి?



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇవాంజెలికల్ క్రైస్తవులు దేవుని యొక్క వ్యాప్తి చెందని గుణములను వర్ణించుటకు ఒకే పదజాలము ఉపయోగించరని వేదాంతశాస్త్ర విద్యార్థులు మొదట నేర్చుకున్నప్పుడు, మనము దేవుని గూర్చి వేర్వేరు భిన్నమైన విషయములను నమ్ముతున్నామని వారనుకుంటారు. క్రమబద్ధ వేదాంతశాస్త్రము యొక్క ప్రతి కోణములో వలెనే, మన మధ్యలో ఉన్న వ్యత్యాసములు వేర్వేరు వేదాంతశాస్త్ర ఉద్ఘాటనలకు ప్రాతినిధ్యము వహిస్తున్నాయను మాట వాస్తవమే. అయతే చాలా సార్లు, దేవుని వ్యాప్తి చెందని గుణములను గూర్చి మనము కలిగియున్న పట్టికలలో భిన్నత్వములు పదజాలములో వ్యత్యాసమునకు మించిన ఒకదానికి ప్రాతినిధ్యం వహిస్తాయి. మన పాఠ్యక్రమమైన *క్రమబద్ధ వేదాంతశాస్త్రమును నిర్మించుటలో* వేదాంతశాస్త్ర సాంకేతిక పదములను గూర్చి మరింత వివరముగా మాట్లాడదాము. కాబట్టి, ఇక్కడ ఈ సులువైన బిందువును గూర్చి మాట్లాడుట మాత్రం సరిపోతుంది: క్రీస్తు యొక్క నమ్మకమైన అనుచరులు దేవుని వ్యాప్తిచెందని గుణములను గూర్చి వేర్వేరు సాంకేతిక పదములను ఉపయోగించినప్పటికీ, చాలావరకు, ఈ పట్టికలు దేవుని గూర్చి మనము కలిగియున్న నమ్మకములు లేక భావనల మధ్య ఉన్నతమైన భేదములను సూచించవు.

మనము ఇంతకు ముందే చూసినట్లు, దేవుడు శరీరము లేనివాడని *ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* ప్రస్తావిస్తుంది. *బెల్జిక్ కన్ఫెషన్* మరియు *వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం* ఈ వ్యక్తీకరణను ఉపయోగించనప్పటికీ, అవి ఇదే నమ్మకమును లేక భావనను వ్యక్తపరుస్తాయి. దేవుడు ఆత్మీయ ఉనికి గలవాడు మరియు అదృశ్యమైనవాడని చెప్పినప్పుడు *బెల్జిక్ కన్ఫెషన్* దీనిని గూర్చి మాట్లాడుతుంది. మరియు దేవుడు ఆత్మయైయున్నాడు, మరియు తద్వారా, శరీరము లేనివాడని *వెస్ట్మినిస్టర్* ఉద్ఘాటిస్తుంది.

దేవుడు భాగములు లేనివాడని కూడా *ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* ఉద్ఘాటిస్తుంది. మరియు దేవుడు సులువైనవాడని వివరించినప్పుడు *బెల్జిక్ కన్ఫెషన్* కూడా ఇదే చెబుతుంది. మనము ఇంతకు ముందు ప్రస్తావించినట్లు, "సులువైన" అనే పదము "విభాగములులేని" లేక "భాగములు లేని" అని చెప్పు పురాతన వ్యక్తీకరణయైయున్నది. మరియు దేవుడు అమితమైనవాడని చెప్పినప్పుడు *వెస్ట్మినిస్టర్* ఈ గుణమును తెలియజేస్తుంది. ఆయన పూర్ణతలకు హద్దులులేవు కాబట్టి ఆయనలో భాగములు లేవు.

ఇదే విధముగా, దేవుడు ఊహకు అందనివాడని కేవలం *బెల్జిక్ కన్ఫెషన్* మాత్రమే తెలియజేస్తుంది. కాని అమితమైన అను పదమును ఉపయోగించుట ద్వారా ఈ దైవిక గుణమును *ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* మరియు *వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం* తెలియపరుస్తాయి. ఎందుకంటే దేవుని మనస్సు హద్దులు లేనిది, దానిని మనము అర్థము చేసుకోలేము.

స్పష్టముగా, వేదాంతవేత్తలు దేవుని వ్యాప్తి చెందని గుణములను అనేక విధాలుగా సమీకరించారు. కాని, మనము ముందు చూసినట్లుగా, దేవుని గూర్చి మన *భావనలు* ఎంతో భిన్నమైనవి కావు. కాబట్టి, మనము ఎల్లప్పుడు కొన్ని ప్రత్యేకించబడిన సాంకేతిక పదములను దాటి ఆలోచన చేసి అవి తెలియజేయుచున్న భావనలు లేక నమ్మకముల మీద దృష్టిపెట్టాలి.

> వేదాంతవేత్తలు తమ పనిని చేయునప్పుడు, లేక సంఘమునకు ఇచ్చుటకు హితోపదేశములను నిర్మించుటకు, సంఘము యొక్క నమ్మకములు మరియు వేదాంతశాస్త్రమును వర్ణించుటకు కొంత మంది విశ్వాసులు కూడివచ్చినప్పుడు, అన్ని సందర్భములలో, ప్రజలు నిజముగా సమ్మతించినట్లయితే మీరు అదే

> సత్యమును వర్ణించుటకు ప్రయత్నిస్తున్నారు. అయితే వారు వేర్వేరు ఎంపికలను చేసుకోవచ్చు. దేవుని యొక్క వర్ణనను గూర్చి మనము ఆలోచించవలసి వస్తే, అనగా, దేవుడు ముగ్గురు పురుషమూర్తులలో ఒకే ఉనికియైయున్నాడు అని మనము అర్థము చేసుకుంటాము, కాని దేవుడు ఒక్కడే అయ్యున్నాడు. అయినను దేవునికి అనేక గుణములు కలవు... ఎంతో విస్తారమైన మరియు ప్రాముఖ్యమైన ఒక విషయమును గూర్చి మనము మాటలాడుట మొదలుపెట్టినప్పుడు వేర్వేరు పదములను ఉపయోగించవలసి వచ్చినప్పుడు అది మనలను ఆశ్చర్యపరచకూడదు... దాగియున్న అర్థమును మరియు పదములు వివరించుటకు ప్రయత్నించుచున్న అర్థమును కనుగొనుటకు మనము అన్వేషించాలి మరియు వాటిని మనము పోల్చగలగాలి. మరియు రెండు వేర్వేరు గుంపుల ప్రజలు రెండు వేర్వేరు విషయములను తెలియజేయుటకు ఒకే పదమును ఉపయోగించునప్పుడు మరింత సందిగ్ధత ఏర్పడుతుంది. మరియు పదములను ఒకదాని తరువాత మరొక దానిని మనము అమర్చలేమని అర్థం చేసుకోవాలి. ఈ ఒప్పుకోళ్ళ యొక్క రచయితలు, వేదాంతవేత్తలు ఏమి వివరించుటకు ప్రయత్నించుచున్నారో తెలుసుకొనుటకు, దాని వెనుక ఉన్న అర్థమును గ్రహించగలుగుటకు మరియు వాటిని సరిపోల్చి భేదము ఎక్కడ ఉన్నది మరియు ఎక్కడ లేదు అని చూచుటకు మనము పదముల వెనుక ఉన్న అర్థమును తవ్వాలి. మరియు చాలా సార్లు మనము ఇలా చేసినప్పుడు మనము ఊహించినదాని కంటే తక్కువ భేదము ఉన్నదని మనము గుర్తిసాము ఎందుకంటే ఇవి లేఖనము యొక్క అధికారము మరియు క్రీస్తు యొక్క కార్యములో నాటబడియున్న ఒప్పుకోలులే. కాబట్టి ఆ ఒక్క సత్యమును వివరించుటకు వారు వేరొక పదమును ఉపయోగించినప్పటికీ, వారు అదే సత్యమును తెలియజేయుటకు ప్రయత్నించుచున్నారు.
>
> — డా. టిం సాన్సబరీ

ఈ గుణముల కొరకు ఇతర పదములు కూడా తరచుగా వాడబడినవని మనము గమనించినప్పుడు ఇది మరింత ప్రాముఖ్యమవుతుంది. ఉదాహరణకు, ఇవాంజెలికల్ క్రైస్తవులు సాధారణముగా వీటిని గూర్చి ప్రస్తావిస్తుంటారు, దేవుని యొక్క సర్వవ్యాపీయత, అనగా దేవుడు అన్ని చోట్ల ఉన్నాడు అనే సత్యము; దేవుని యొక్క సర్వజ్ఞానము, అనగా ఆయన సమస్తము ఎరిగినవాడు అనే సత్యము; మరియు దేవుని యొక్క సర్వశక్తి, దేవుడు సమస్త-బలము గలవాడనే సత్యము. అనేకమంది వేదాంతవేత్తలు దేవుని యొక్క సృష్టికి పూర్వ స్థితిని గూర్చి, అనగా దేవుడు స్వయం-సమృద్ధిగలవాడు మరియు సృష్టి నుండి స్వతంత్రుడైయున్నాడు అనే సత్యమును గూర్చి మాట్లాడతారు; మరియు దేవుని యొక్క సార్వభౌమత్వమును గూర్చి, అనగా దేవుడు సృష్టి అంతటి మీద సంపూర్ణ నియంత్రణ కలిగియున్నాడు అనే సత్యమును గూర్చి మాట్లాడతారు. స్పష్టత కొరకు, ఈ సిద్ధాంతములకు సంబంధించిన కొన్ని అంశముల విషయములో కొన్ని అసమ్మతులు ఉన్నాయి. కాని, చాలా వరకు,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పదజాలములోని భిన్నత్వము ప్రఖ్యాతిగాంచిన ఇవాంజెలికల్ వేదాంతవేత్తల మధ్య పెద్ద వ్యత్యాసములను సంబోధించదు.

దేవుడు ఆయన సృష్టి నుండి ఎలా వేరుగా ఉన్నాడు అని గుర్తించుటకు బైబిలు పునాదిని, మరియు దేవుని సిద్ధాంతములోని ఈ కోణము విషయములో ఇవాంజెలికల్ క్రైస్తవుల మధ్య ఉన్న వేదాంతశాస్త్ర వ్యత్యాసమును మనము పరిగణించాము కాబట్టి, ఇప్పుడు ఈ దైవిక పూర్ణతలను మరింత సంపూర్ణంగా నిర్వచించుటలో మనకు ఉపయోగపడు పలు బైబిలు దృష్టికోణములను మనము చూడవలసియున్నది.

## బైబిలు దృష్టికోణములు

దేవుడు తన సృష్టి నుండి ఎలా దూరముగా ఉన్నాడో వివరించుటకు కొన్ని పదముల పట్టికను సమకూర్చుట ఒక ఎత్తు. మరియు ఈ పదజాలములను తగిన లేఖన బోధనలతో గుర్తించుట మరొక ఎత్తు. దేవుని వ్యాప్తి చెందని గుణములు క్రైస్తవ వేదాంతశాస్త్రములో అత్యంత సంక్లిష్టమైన భావనలలో కొన్నిగా ఉన్నాయి. ఫలితముగా, ఈ పదముల యొక్క అర్థములను నిర్ధారించుటకు క్రైస్తవులు తరుచుగా ఎంతో కృషి చేశారు. మనము ముందు చూడబోవుచున్నట్లు, దేవుని యొక్క వ్యాప్తి చెందని గుణములను గూర్చి కొన్ని గంభీరమైన అపార్థములను నివారించుటకు దేవుని గూర్చిన అనేక బైబిలు దృష్టికోణములను మనము పరిగణలోనికి తీసుకోవాలి.

మనము మనస్సులో ఉంచుకోవలసిన బైబిలు దృష్టికోణముల యొక్క వైశాల్యమును చూచుటకు, మనము రెండు దశలలో చూద్దాము. మొదట, దేవుని వ్యాప్తిచెందని గుణములను గూర్చి స్పష్టతనిచ్చుటకు లేఖనములు దేవుని యొక్క స్వతంత్ర శ్రేష్టత మీద ఎలా దృష్టిని ఉంచుతాయో మనము చూద్దాము. మరియు రెండవదిగా, దైవిక అంతర్ వ్యాప్తిని గూర్చి లేఖనముల బోధలను మనము చూద్దాము. దైవిక స్వతంత్ర శ్రేష్టతను గూర్చి బైబిలు బోధలను మొదట చూద్దాము.

### దైవిక స్వతంత్ర శ్రేష్టత

> స్వతంత్ర శ్రేష్టతలో పైన, పైన మరియు అందరికీ ఆవల అనే భావన ఉంటుంది, కాబట్టి దేవుని యొక్క స్వతంత్ర శ్రేష్టతను గూర్చి మాట్లడునప్పుడు మనము ఏమి అనుచున్నామంటే — ఒక విధంగా, అది చిత్రాత్మక భాష — వాస్తవానికి మనము దేవుని గూర్చి ఆలోచన చేయు విధానములో మాట్లాడుచున్నాము, మరియు దేవుడు గొప్పవాడును మానవులందరి కంటే ఉన్నతమైనవాడునని మనము ఆలోచన చేయుచున్నాము. కాబట్టి దేవుని స్వతంత్ర శ్రేష్టత, లేక దైవిక స్వతంత్ర శ్రేష్టతను గూర్చి మాట్లాడుట అంటే, దేవుడు ఆయన స్వభావములో స్వాభావికముగా దేవుడైయున్నాడని వర్ణించుట... ఆయన ఒక విగ్రహము కాడు, మానవుల ద్వారా నియంత్రించబడి లేక గారడీల ద్వారా శాసించబడు ఒక దైవము కాదుగాని, ఆయన దేవుడైయున్నాడు. కాబట్టి దేవుడు ఎవరు అని ఆలోచించుటలో ఒక భాగము, ఆయన నిజముగా దేవుడైయున్నాడు, కాబట్టి ఆరాధనకు యోగ్యుడని అంగీకరించుటయైయున్నది... యెషయా: "పరిశుద్ధుడు,

> పరిశుద్ధుడు," ఈ గొప్ప, విశాలమైన దేవుడు, సృష్టికర్త, కాలము మరియు వైశాల్యము యొక్క యజమాని, ఆయన సృష్టికి ఎంతో ఉన్నతమైన స్థానములో ఉన్నవాడు, మరియు మానవుల నియంత్రణలన్నిటి కంటే ఉన్నతమైనవాడు — స్వతంత్ర శ్రేష్టత గలవాడు. దేవుడు ఆయన సొంత స్వాభావిక స్వభావమును కలిగియున్నాడు.
>
> — డా. జోష్ మూడి

సులువుగా చెబితే, "దైవిక స్వతంత్ర శ్రేష్టత"ను గూర్చి మనము మాటలాడునప్పుడు దేవుడు ఆయన సృష్టి కొరకు స్థాపించిన హద్దులతో పరిమితమైలేడని మన అర్థము. ఆయన సృష్టికి పైన మరియు ఆవల ఉన్నాడు. దేవుని వ్యాప్తిచెందని గుణములను గూర్చిన ప్రతి స్థిరమైన పట్టిక దేవుని స్వతంత్ర శ్రేష్టతను గూర్చి బైబిలు చేయు బోధనల మీద ఆధారపడియుంటుంది. కాని సమయానుకూలము కొరకు మరియు సులభతరము చేయుటకు, మన అర్థమును ఉదాహరించుటకు *వెస్ట్మి నిస్టర్ షార్టర్ కేటకిజం* యొక్క నాల్గవ ప్రశ్నను చూద్దాము.

*షార్టర్ కేటకిజం* దైవిక స్వతంత్ర శ్రేష్టతను గూర్చి మూడు వ్యాప్తిచెందని పూర్ణతలను సూచిస్తూ మాట్లాడుతుంది. దేవుడు అమితమైనవాడని, నిత్యుడని మరియు మార్పుచెందనివాడని అది మనకు తెలియజేస్తుంది. దేవుడు అమితమైనవాడని లేఖనములు బోధించు విధానమును మొదట చూద్దాము.

అమితమైన. "అమితమైన" అను పదము బైబిలులో లేదు అని తెలుసుకొని అనేకమంది క్రైస్తవులు ఆశ్చర్యపోతారు. బదులుగా, లేఖనముయందంతట అనేక విధాలుగా కనిపించు ఒక భావన కొరకు ఉపయోగించిన తత్వవాద సాంకేతిక పదమిది. ఆంగ్ల భాషలో, "అమితమైన లేక ఇంఫైనేట్" అనే పదము రెండు ల్యాటిన్ వేదాంతశాస్త్ర పదముల నుండి వెలువడుతుంది. మొదటిది ఇమ్మ్యనస్, అనగా "కొలవలేనిది" లేక "లెక్కించలేనిది." రెండవది ఇన్ఫినిటస్, అనగా "అంతములేనిది" లేక "అపారమైనది." కాబట్టి, దేవుడు అమితమైనవాడని మనము చెప్పునప్పుడు, దేవుడు ఆయన చేసిన మితమైన సృష్టికి వ్యతిరేకముగా ఉన్నాడని మన అర్థము. ఆయన కొలతలేనివాడు, లెక్కించలేనివాడు, అంతములేనివాడు, మరియు అపారమైనవాడు. సులువుగా మాట్లాడితే: దేవుని పూర్ణతలు హద్దులు లేనివి.

దేవుడు అమితమైనవానిగా ఉన్న అనేక మార్గములను అనేక బైబిలు లేఖన భాగములు స్పష్టముగా సూచిస్తాయి. ఉదాహరణకు, 1 రాజులు 8:27లో, "ఆకాశ మహాకాశములు సహితము నిన్ను పట్టజాలవు" అని సొలొమోను ప్రకటించినప్పుడు దేవుడు పట్టజాలనివాడని సొలొమోను సూచించుచున్నాడు. మరియు, రోమా. 11:33లో, "...తీర్పులు శోధింపనెంతో ఆశక్యములు, మరియు ఆయన మార్గములెంతో అగమ్యములు" అని దేవుని గూర్చి మాట్లాడినప్పుడు దేవుని జ్ఞానము మరియు వివేకము కొలవలేనిది అని పౌలు సూచించాడు. మరియు కీర్తనలు 139:6లో కీర్తనకారుడు, దేవుడు ఎంతో గొప్పవాడని మరియు ఆయన జ్ఞానము "నాకు మించినది, అది అగోచరము, అది నాకు అందనిది" అని చెబుతున్నాడు. దేవుడు ఆయన యొక్క పూర్ణతలలో అమితమైనవాడని మాటలాడుట సరైనదేనని ఇలాంటి లేఖన భాగములు సూచిస్తున్నాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> దేవుని అమితత్వము దేవుని యొక్క అపారత్వమును గూర్చి మాట్లాడుకు ఒక మార్గమైయున్నది. మనము సమయము మరియు స్థాన పరిమితిగలవారము. మన సొంత జీవితములు కూడా కాలము మరియు రోదసిలో కొనసాగుతాయి. ఈ రెండు సమానతలను గూర్చి కూడా నైరూప్యముగా మాట్లాడుట కష్టము. కాబట్టి, దేవుని యొక్క అమితత్వమును గూర్చి మనము మాట్లాడునప్పుడు, మన వలె దేవుడు కాలము మరియు రోదసి ద్వారా బంధింపబడి లేడని మనము తెలియజేయుటకు ప్రయత్నించుచున్నాము. కాబట్టి, దేవుని యొక్క ఆనిత్య ఉనికి, లేక ప్రాదేశిక ఉనికి, విభాగముల దురుపయోగమును పోలియున్నది. ఒక విధంగా దేవుడు — మన అనుభవమునకు ఆవల ఉన్న అనుభవమును గూర్చి మాట్లాడుటకు మనము భాషను ఉపయోగించుచున్నాము — కాలమునకు వెలుపల ఉన్నాడు, అయినప్పటికీ కాలమును గూర్చి మాట్లాడుటకు మనము ప్రాదేశిక భాషను ఉపయోగించుచున్నాము. కాబట్టి దేవుని యొక్క అమితత్వమును గూర్చి మాట్లాడుట అంటే మన వలె దేవుడు పరిమితమైనవాడు కాదు అని తెలియజేయుట.
>
> — డా. రిచర్డ్ లింట్స్

దేవుడు అమితమైనవానిగా ఉన్న మార్గములను బయలుపరచుట ద్వారా దైవిక స్వతంత్ర శ్రేష్టతను ఉద్ఘాటించుటతో పాటుగా, దేవుడు నిత్యుడను నైరూప్య ఆలోచనను కూడా లేఖనములు సూటిగా సంబోధిస్తాయి.

నిత్యమైన. ఆంగ్ల పదమైన “ఇటర్నల్ లేక నిత్యమైన” అను మాట పాత నిబంధనలో బైబిలు పదములైన “ఎడ్” (עַד), “ఒలం”ను (עוֹלָם) అనువదించుటకు ఎక్కువసార్లు మరియు “నట్సాక్”ను (נֶצַח) అనువదించుటకు కొన్నిసార్లు, మరియు గ్రీకు పాత నిబంధన లేక సెప్టుజెంట్ మరియు క్రొత్త నిబంధనలో “అయియోన్” (αἰών) మరియు “అయియోనియోస్” (αἰώνιος) అను పదములను అనువదించుటకు ఉపయోగించబడింది. అవును, ఈ పదములు సృష్టి యొక్క భాగములకు కూడా అన్వయించబడతాయి, కాని దేవునికి అన్వయింపబడు విధముగా మాత్రము అన్వయింపబడవు. సృష్టి తాత్కాలికమైనది, మరియు అనేక విధములుగా కాల పరిమితిగలది. కాని దేవుడు అలా కాదు. దేవుడు నిత్యుడు అనగా దేవుని పూర్ణతలు సమయమునకు లోబడినవి కావు.

దేవుని నిత్యత్వము యొక్క అనేక కోణములను గూర్చి అనేక బైబిలు లేఖన భాగములు మాట్లాడతాయి. ఉదాహరణకు, 1 తిమోతి 1:17 దేవుని గూర్చి నిత్యమైన రాజు అని మాట్లాడుతుంది. అక్కడ ఇలా ఉన్నది, “సకల యుగములలో రాజైయుండి . . . అద్వితీయ దేవునికి ఘనతయు మహిమయు యుగయుగములు కలుగును గాక.” ప్రకటన 4:8లో, “భూత వర్తమాన భవిష్యత్కాలములలో ఉండు” అని పరలోక జీవులు పిలచినప్పుడు అవి దేవుని నిత్యుడని స్తుతించుచున్నవి. మరియు 2 పేతురు 3:8లో దేవుడు చరిత్ర అంతటిపైన స్వతంత్ర శ్రేష్టత కలిగియున్న విషయమును గూర్చి మాట్లాడుతు ఇలా వ్రాయబడియున్నది, “ప్రభువు దృష్టికి ఒక దినము

వెయ్యిసంవత్సరములవలెను, వెయ్యిసంవత్సరములు ఒక దినమువలెను ఉన్నవి." ఇవి మరియు ఇతర అనేక వాక్య భాగములు దేవుని పూర్ణతలు నిత్యమైనవని స్పష్టము చేస్తాయి.

> దేవుడు నిత్యుడని బైబిలు తరచుగా మాట్లాడుతుంది. అనగా నిత్యము నుండి నిత్యము వరకు, అనగా దేవుడు లేని లేక దేవుడు ఉనికిలో లేని ఆరంభము లేదు. అయితే సృష్టి నిత్యమైనది కాదు. సృష్టికి ఆరంభము కలదు. విశ్వమంతటికి ఆరంభము కలదు. దేవుడు శూన్యములో నుండి భూమ్యాకాశములను సృజించాడు. అయితే దేవునికి మాత్రము ఆరంభము లేదు. దేవుడు నిత్యము నుండి అంతము లేనివానిగా ఉన్నాడు, మరియు దేవుడు నిత్యము వరకు దేవుడు, కాబట్టి నిత్యత్వము నుండి నిత్యత్వము వరకు ఆయన ఉన్నాడు. కాబట్టి, "నిత్యమైన" అను మాట ఆయన నిత్యత్వము నుండి నిత్యత్వము వరకు ఉన్న విషయమును సూచిస్తుంది. దేవుడు ఉనికిలో లేని ఏ సమయము లేదు, అది భూత కాలములోనైనా లేక భవిష్యత్తు కాలములోనైనా.
>
> — రెవ. డా. పాల్ ఆర్. రాబే

దేవుడు అమితమైనవాడు మరియు నిత్యుడని స్థాపించుట ద్వారా మాత్రమే లేఖనములు దైవిక స్వతంత్ర శ్రేష్టతను తెలియపరచవు గాని, దేవుడు మార్పులేనివాడని కూడా అవి స్పష్టముగా తెలియజేస్తాయి.

మార్పులేని. దేవుడు మార్పులేనివాడని సూచించు అనేక లేఖన వ్యక్తీకరణలు ఉన్నాయి. హెబ్రీ క్రియాపదమైన "షనాహ్" (שָׁנָה) అంటే "మార్పు చెందుట." "నచం" (נָחַם) అనే క్రియా పదము యొక్క అర్థము "ఒకని మనస్సును మార్చుకొనుట." క్రొత్త నిబంధన గ్రీకు పదమైన "పేరల్లగే" (παραλλαγή) అను మాటకు అర్థము "మార్పు" లేక "భేదము." సృష్టిలోని సమస్తము ఒక స్థాయిలో మార్పు చెందదగినదని సాధారణ అనుభవము మరియు బైబిలు స్పష్టము చేస్తాయి. అయితే ఈ పదములను దేవునికి అన్వయించినప్పుడు, దేవుడు ఆయన సృష్టికి భిన్నముగా ఉన్న వేరొక మార్గమును గూర్చి అవి మాటలాడతాయి. బైబిలు ప్రకారం దేవుని పూర్ణతలు మార్పు చెందనివి.

ఆయన మార్పులేనివాడని దేవుడు స్వయంగా మలాకీ 3:6లో స్పష్టముగా చెప్పాడు. ఈ వచనములో, "యెహోవానైన నేను మార్పులేని వాడను" అని చెప్పుట ద్వారా దేవుడు ఆయన సొంత స్థిరత్వమును ఇశ్రాయేలు సమర్పణలోని అస్థిరత్వముతో వ్యత్యాసపరుస్తున్నాడు. సంఖ్యా. 23:19 ఈ విధముగా చెబుతు దేవుని మానవుల నుండి వ్యత్యాసపరుస్తుంది, ". . . ఆయన మానవుడు కాడు పశ్చాత్తాపపడుటకు ఆయన నరపుత్రుడు కాడు . . ." మరియు యాకోబు 1:17లో, దేవుని ఈ విధముగా వర్ణిస్తూ యాకోబు ఆయన శ్రోతలకు దేవుని స్థిరత్వమును గూర్చి తెలియజేస్తున్నాడు, ". . . జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును; ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనములవలన కలుగు ఏ ఛాయయైనను లేదు." దేవుడు మార్పులేనివాడు లేక మార్పుచెందనివాడని ఇలాంటి అనేక లేఖన భాగములు స్పష్టము చేస్తాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుడు మారనివాడు, మరియు ఇది అనేక చోట్ల బైబిలు నుండి సూటిగా వెలువడుతుంది, కాని అన్నిటి కంటే స్పష్టముగా, "యేసు క్రీస్తు నిన్న, నేడు, మరియు నిరంరతము ఏకరీతిగా ఉన్నవాడు." దేవుడు మారనివాడని బైబిలు స్పష్టముగా తెలియజేస్తుంది, అయినను మార్పు చెందినట్లు అనిపించు కొన్ని విషయములను కూడా అది వివరిస్తుంది... ఉదాహరణకు, దేవుని ధర్మశాస్త్రమును గూర్చి మనము మాటలాడునప్పుడు, కాలక్రమములో దేవుడు సున్నితమైయ్యాడని బైబిలు సూచించదని మీకు తెలుసా. దేవుడు ఆయన స్థాయిని తగ్గించుకోడు. ఆయన మానవ జాతి వైపు కొన్ని వేల సంవత్సరముల వరకు చూసి, "సరే, వారు పరిపూర్ణులు కారని నాకు తెలుసు, కాని వారు ఎంత అసంపూర్ణులో నేను ఇప్పుడు గమనిస్తున్నాను, కాబట్టి వారు ఇప్పుడు అదే స్థాయిలో జీవించవలసిన అవసరము లేదు," అని ఆయన అనలేదు. ఈ విషయములు ఎన్నడు మారవు. దేవుడు సీనాయి పర్వతము మీద మోషేకు బయలుపరచిన విషయములు మరియు దేవుడు లేఖనములయందంతట బయలుపరచిన విషయములు నేటికి అలాసే ఉన్నాయి. మనము అదే స్థాయిని నేడు కూడా కలిగియున్నాము, మరియు సువార్త కూడా మార్పు చెందనిది కాకపోతే ఇది చాలా భయానకమైనదైయుండేది, దేవుడు ఎల్లప్పుడు సృష్టిని ప్రేమించాడు మరియు స్పష్టముగాను, ఉద్దేశపూర్వకముగాను, మన జీవితములలో మార్పును కలిగించుటకు, మనము నరకములో నిత్యముండకుండా ఆయనతో పరలోకములో ఎల్లప్పుడూ నివసించునట్లు మన జీవితములలో మార్పు తెచ్చుటకు ఆయన ఈ లోకములోనికి వచ్చాడు... దేవుని మార్పులేని తనము ఒక వైపు మనకు హెచ్చరిక అయితే మరొక వైపు అది మనకు గొప్ప ఆదరణగా ఉన్నది.

— డా. జెఫ్రీ మూర్

మనము సాధారణ ప్రత్యక్షతను మరియు లేఖనములను రెంటిని పరిగణించినప్పుడు, దేవుడు సృష్టిపై ఈ మూడు విధములుగా కూడా స్వతంత్ర శ్రేష్ఠత కలిగియున్నాడు అను విషయమును తిరస్కరించుట కష్టమవుతుంది. సృష్టి మితమైనది, కాని దేవుడు అమితమైనవాడు. సృష్టి అనిత్యమైనది, కాని దేవుడు నిత్యమైనవాడు. సృష్టి మార్పు చెందునది, కాని దేవుడు మార్పు చెందనివాడు.

అయినను, ఇక్కడ మనము కొంచెం జాగ్రత్తగా ఉండాలి. "అమితమైన," "నిత్యమైన" మరియు "మార్పులేని" అనే పదములు ఎంత నైరూప్యమైనవంటే వాటిని చాలా సులువుగా అపార్థము చేసుకొనవచ్చు. ఉదాహరణకు, వేదాంతశాస్త్రము యొక్క ఆరంభ విద్యార్థులలో అనేక మంది తీవ్రతలలోనికి వెళ్తుంటారు. దేవుని యొక్క వ్యాప్తి చెందని గుణములు దేవునికి మరియు ఆయన సృష్టికి మధ్య అభేద్యమైన అవరోధమును కలిగిస్తాయి అన్నట్లు వారు వ్యవహరిస్తుంటారు. దీనికి వ్యతిరేకముగా లేఖనములోను మరియు క్రమబద్ధ వేదాంతశాస్త్రములోను స్పష్టమైన బోధనలు ఉన్నప్పటికీ, కొంత మంది కేవలం దేవుని స్వతంత్ర శ్రేష్ఠతను మాత్రమే చూస్తారు. దేవుడు అమితమైనవాడు, నిత్యుడు

మరియు మార్పులేనివాడు కాబట్టి, ఆయన మితమైన, అనిత్యమైన మరియు మార్పుచెందు లోకములోనికి ప్రవేశింపలేడని వారు తమను తాము ఒప్పించుకొనుటకు ప్రయత్నిస్తారు.

ఉదాహరణకు, దేవునికి అమితమైన జ్ఞానము ఉన్నది గనుక ఆయన ఎన్నడును పరిస్థితులను విచారించడని అనేక మంది వాదిస్తారు. అయితే లేఖనములు చాలా సార్లు దీనికి భిన్నముగా మాట్లాడతాయి. ఉదాహరణకు, ఆది. 18:20-21లో, సొదొమ గొమొఱ్ఱాల పాపమును విచారణ చేయుటకు దేవుడు దేవదూతలను పంపాడు.

అదే విధంగా, దేవుడు నిత్యమైనవాడు గనుక, మానవ విధేయత మరియు అవిధేయతలకు స్పందించుటకు ఆయన ఎన్నడు ఆగడని మరి కొందరు అభిప్రాయపడతారు. వాస్తవానికి, ఆయన దీనిని చాలా సార్లు చేస్తాడు. ఉదాహరణకు, నిర్గమములో ఇశ్రాయేలీయులు తమ విధేయతా పరీక్షలలో విఫలులగునంత వరకు వారికి తీర్పు తీర్చకుండా దేవుడు వేచియుండెనని ద్వితీ. 8:2 తెలియజేస్తుంది.

దీనికి తోడు, దేవుడు మార్పుచెందనివాడు గనుక దేవుడు ప్రార్థనలకు ఎన్నడును స్పందించడని అనేకులు అభిప్రాయపడతారు. కాని బైబిలుయంతట దేవుడు ప్రార్థనలకు స్పందించాడు. దీనిని మనము నిర్గమ. 32:14 వంటి వాక్యభాగములలో చూడవచ్చు. సీనాయి పర్వతము యొద్ద ఇశ్రాయేలీయులను నాశనం చేస్తానని దేవుడు సెలవిచ్చిన తరువాత, ఆయన మోషే ప్రార్థన విని ఆయన ప్రజలను నాశనము చేయకుండా మనస్సు మార్చుకుంటాడు.

కాబట్టి, ఇట్టి ఇవాంజెలికల్ క్రైస్తవులు దేవుని వ్యాప్తి చెందని గుణములను గూర్చి వారు కలిగియున్న ఈ అభిప్రాయములను లేఖనములలో ఇలాంటి బోధనలతో ఎలా సమాధానపరచగలరు? దురదృష్టవశాత్తు, చాలా సార్లు వారు సృష్టిలో దేవుని కార్యములను గూర్చిన బైబిలు బోధనలను కేవలం "అగుపాటులు"గానే పరిగణిస్తారు. ఈ దృష్టి కోణము ప్రకారము, దేవుడు వాస్తవముగా తన సృష్టిలో పాలుపంచుకొనడు. ఆయన పాలుపంచుకొనుచున్నాడను *భావనను* మాత్రమే ఇస్తున్నాడు. కాని, సృష్టిలో ఆయన పాలుపంపులను గూర్చిన సత్యమును చిన్నబుచ్చున్నట్లు దేవుని వ్యాప్తిచెందని గుణములను గూర్చి మనము ఆలోచన చేసినప్పుడు, మనము బైబిలు విశ్వాసము యొక్క గుండెకాయను కొడుతున్నాము. దేవుడు తన మితమైన, అనిత్యమైన మరియు మార్పుచెందు సృష్టిలో నిజముగాను పూర్తిగాను పాలుపంచుకొనుచున్నాడు అనే సత్యము కంటే మరింత ప్రాముఖ్యమైనది లేఖనములో ఏమి ఉన్నది? దేవుడు మనతో పాలుపంచుకుంటాడు అను సత్యము కంటే మరింత ముఖ్యమైన విషయము మనందరికీ ఏమి ఉంటుంది?

ఈ గంభీరమైన అపార్థములను నివారించుటకు, దేవుని వ్యాప్తిచెందని గుణములను గూర్చి సంపూర్ణ బైబిలు దృష్టికోణములు మనము ఎల్లప్పుడు పరిగణించాలి. లేఖనములు స్వతంత్ర శ్రేష్టతను గూర్చి మాట్లాడు విధమును మనము చూశాము. కాబట్టి ఇప్పుడు, అవి దైవిక అంతర్ వ్యాప్తిని ఉద్ఘాటించు విధానమును చూద్దాము.

## దైవిక అంతర్ వ్యాప్తి

మొత్తానికి, "దైవిక అంతర్ వ్యాప్తి," ఆయన సృష్టిలో దేవుని పాలుపంపుల యొక్క వాస్తవమును సూచిస్తుంది. వాస్తవానికి, దేవుని యొక్క స్వతంత్ర శ్రేష్టత కంటే ఎక్కువ సమయమును దేవుని యొక్క అంతర్ వ్యాప్తిని గూర్చి చర్చించుటకు బైబిలు కేటాయిస్తుంది. దేవుని చారిత్రిక వ్యక్తీకరణలను లేఖనము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నివేదించు అనేక మార్గములలో దీనిని మనము చూడవచ్చు. "చారిత్రిక వ్యక్తీకరణములు" అనగా బైబిలు చరిత్రయంతటిలో దేవుడు స్వయంగా పాలుపంచుకున్న మార్గములు. లేఖనములు మనకు దేవుని యొక్క అనేక వర్ణనలను ఇస్తాయి. అవి ఆయనకు గల పలు పేర్లను మరియు బిరుదులను బయలుపరుస్తాయి; అవి దేవునికి లెక్కలేనన్ని అలంకారములను మరియు ఉపమానములను ఉపయోగిస్తాయి; మరియు అవి ఆయన చేసిన అనేక కార్యములను నివేదిస్తాయి. కొన్ని సందర్భాలలో, లేఖనములు కొంత కాలము వరకు కలిగిన దేవుని యొక్క చారిత్రిక వ్యక్తీకరణల మీద దృష్టిపెడతాయి. మరికొన్ని సందర్భాలలో, ఎక్కువ కాలము పాటు ఆయన యొక్క చారిత్రిక వ్యక్తీకరణలను ప్రతిబింబిస్తాయి. అవి ఆయన పరలోక న్యాయస్థానములో మరియు భూమి మీద దేవుని యొక్క కార్యములను గూర్చి మాట్లాడతాయి. ఆత్మీయ లోకముతోను మరియు భౌతిక లోకముతోను; పెద్ద గుంపులతోను మరియు చిన్న గుంపులతోను; కుటుంబములతోను మరియు వ్యక్తులతోను దేవుని యొక్క సంభాషణలను గూర్చిన విషయములను అవి బయలుపరుస్తాయి.

దురదృష్టవశాత్తు, కొంతమంది సద్బుద్ధి గల క్రైస్తవులు కూడా దైవిక అంతర్ వ్యాప్తిని గూర్చిన బైబిలు ఉద్ఘాటనను తప్పుగా అనువదించారు. వారు సృష్టితో దేవుని యొక్క పాలుపంపులను దైవిక స్వతంత్ర శ్రేష్ఠత యొక్క తిరస్కరణగా చూశారు. వీటిలో కొన్ని అభిప్రాయములు మిగిలిన వాటి కంటే మరింత తీవ్రమైనవి. కాని, ఏదో ఒక విధముగా, వారంతా దైవిక అంతర్ వ్యాప్తిని ఎంతగా వక్కాణిస్తారంటే వారు దేవుని వ్యాప్తి చెందని గుణములను తిరస్కరిస్తారు.

ఉదాహరణకు, దేవుడు ప్రశ్నలు అడుగుతాడు కాబట్టి, నిరాశను వెళ్ళబుచ్చుతాడు కాబట్టి, మరియు చెడును వెంటనే అధిగమించడు కాబట్టి దేవుడు మితమైనవాడని వారు నిర్ధారిస్తారు. ఆయన ప్రజలను పరీక్షించి, వారికి రక్షణను అనుగ్రహించి, తీర్పును గూర్చి వారిని బెదిరించు వరకు దేవుడు కార్యము చేయకుండా వేచియుంటాడు కాబట్టి దేవుడు నిత్యుడు కాడని కొందరు వేదాంతవేత్తలు సూచిస్తారు. దేవుడు ప్రార్థనలకు జవాబులిస్తాడు కాబట్టి, మనస్సు మార్చుకుంటాడు కాబట్టి, నిర్ధారణ నియమములను మార్చుతాడు కాబట్టి దేవుడు మార్పు చెందువాడని ఈ వేదాంతవేత్తలే నివేదిస్తారు. ఈ ఆలోచనలు దైవిక అంతర్ వ్యాప్తిని ఎత్తి చూపు నిమిత్తము దైవిక స్వతంత్ర శ్రేష్ఠత యొక్క సంపూర్ణ సత్యమును తిరస్కరిస్తారు.

ఈ విధముగా దేవుడు అమితమైనవాడు, నిత్యుడు మరియు మార్పులేనివాడను విషయములను తిరస్కరించుట కూడా బైబిలు విశ్వాసము యొక్క గుండెకాయను కొట్టుటయే అవుతుంది. దేవుడు ఆయన శక్తిలో పరిమితమైనవాడైతే దేవుని ఉద్దేశములు తప్పిపోవని మనము ఎలా నిర్ధారణ పొందగలము? దేవుడు కాల పరిమితిగలవాడైతే, దేవుడు మన నిత్య రక్షణను స్థిరపరచాడని మనము నిశ్చయత ఎలా కలిగియుండగలము? దేవుడు మార్పు చెందువాడైతే దేవుని వాగ్దానములు ఆధారయోగ్యములని మనము ఎలా ఉద్ఘాటించగలుగుతాము? దేవుని యొక్క అంతర్ వ్యాప్తిని — చరిత్రలో ఆయన సంపూర్ణ పాలుపంపులు — ఉద్ఘాటించుట ఎంత ప్రాముఖ్యమో అంతే ప్రాముఖ్యతతో మనము దేవుని వ్యాప్తి చెందని గుణములను గూర్చిన లేఖన బోధనలను కూడా ఉద్ఘాటించాలి.

దేవుని యొక్క వ్యాప్తి చెందని గుణములను అర్థము చేసుకొనుటకు, దేవుని అంతర్ వ్యాప్తి మరియు ఆయన స్వతంత్ర శ్రేష్ఠతను గూర్చిన సంపూర్ణ బైబిలు దృష్టికోణములను మనము బలముగా పట్టుకోవాలి. దీనిని చేయుట సులువైన పని కాదు ఎందుకంటే దేవుని యొక్క మర్మములను

చొచ్చుకుపోవుటకు మన మానవ సామర్థ్యముల యొక్క పరిమితులకు వెంటనే మనము చేరుకుంటాము. త్రిత్వము మరియు క్రీస్తు యొక్క రెండు స్వభావములు వంటి ఇతర కష్టమైన అంశముల వలెనే, దేవునిని గూర్చి మన అవగాహనకు మించిన సత్యములను మనము ఎదుర్కొంటాము. అయితే చివరి విశ్లేషణలో, దేవుని యొక్క స్వతంత్ర శ్రేష్టత మరియు అంతర్ వ్యాప్తి రెంటిని హత్తుకోమని లేఖనములు మనకు పిలుపునిస్తాయి. దేవుని యొక్క వ్యాప్తిచెందని పూర్ణతల యొక్క సంపూర్ణ సత్యముతోను *మరియు* ఆయన సృష్టిలో దేవుని యొక్క పాలుపంపులను గూర్చిన సంపూర్ణ సత్యముతోను మనము ఏకీభవించి నిలువబడతాము.

ఈ బైబిలు సత్యమును కీర్తనలు 115:3 ఈ విధముగా క్రోడీకరిస్తుంది:

> మా దేవుడు ఆకాశమందున్నాడు తన కిచ్ఛవచ్చినట్లుగా సమస్తమును ఆయన చేయుచున్నాడు (కీర్తనలు 115:3).

దేవుని స్వతంత్ర శ్రేష్టతను — "దేవుడు పరలోకములో ఉన్నాడు" అనే సత్యమును — సృష్టిలో "ఆయనకు నచ్చినది ఆయన చేస్తాడు" అను విషయము మీద మనము కలిగియుండు నిశ్చయతకు ఆధారముగా ఈ లేఖన భాగము ఎలా అభిప్రాయపడుతుందో చూడండి.

ఇది ఎంత మర్మమైనదిగా ఉన్నప్పటికీ, దేవుడు అమితమైనవాడైయున్నాడు, కాని దీని అర్థము ఆయన మితమైనవారితో పాలుపంచుకోడు అని కాదు. బైబిలు దృష్టికోణము ఆధారంగా, దీనికి *కారణము* దేవుడు అమితమైనవాడు కాబట్టి మితమైన లోకములో ఆయనకు తోచిన విధముగా ప్రవేశించగలడు.

దేవుడు నిత్యమైనవాడు, కాని దీని అర్థము ఆయన కాలమునకు వెలుపల ఉన్నాడని కాదు. కాని, ఆయన యొక్క నిత్యత్వము కారణంగా ఆయనకు నచ్చిన విధముగా ఆయన కాలములో పాలుపంచుకొనగలడు.

దేవుడు మార్పుచెందనివాడు, కాని దీని అర్థము ఆయన మార్పులో పాలివాడు కాదని కాదు. దేవుడు ఆయన పరిపూర్ణతలన్నిటిలో మార్పులేనివాడు *కాబట్టి* ఆయన మార్పుచెందు సృష్టిని ఆయనకు తోచిన విధముగా పని చేయునట్లు చేస్తాడు.

మనము ముందు చూసినట్లు, దేవుని యొక్క వ్యాప్తి చెందని గుణములను సరిగా అర్థము చేసుకొనుటకు దేవుని స్వతంత్ర శ్రేష్టత *మరియు* అంతర్ వ్యాప్తిని గూర్చిన బైబిలు బోధలన్నిటిని మనము హత్తుకోవాలి.

> వేదాంతవేత్తలు దేవుని యొక్క స్వతంత్ర శ్రేష్టతను గూర్చి, అనగా ఆయన ఎంత ఉన్నతమైనవాడో మరియు ఎంత గొప్పవాడో అను దానిని గూర్చి, మాత్రమే మాట్లాడరు గాని, దేవుని యొక్క అంతర్ వ్యాప్తిని గూర్చి, అనగా ఆయన సాన్నిహిత్యము మరియు ఆయన సన్నిధి యొక్క ప్రత్యక్షతను గూర్చి కూడా మాట్లాడతారు. లోకములో జరుగు ప్రతి దానిలోనూ దేవుడు సన్నిహితముగా పాలుపంచుకొనుచున్నాడు మరియు ఆయన మనకు దగ్గరగా ఉన్నాడు. మరియు దీనిని మనము యేసు క్రీస్తు మరియు ఆయన నరావతారములో ఉన్నతమైన విధముగా చూస్తాము, దానిలో అదృశ్య దేవుని కుమారుడు మానవ శారీర రూపములో దృశ్యమైయ్యాడు మరియు మన మానవ స్థితిలోనికి దిగివచ్చాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> దేవుని అంతర్ వ్యాప్తిని మనము పరిశుద్ధాత్మ దేవుని యొక్క సానిహిత్యములో కూడా చూడవచ్చని నేననుకొంటాను... మరియు ఇది దేవుని స్వభావము మరియు ఉనికి యొక్క మర్మములలో ఒకటైయున్నది. ఆయన మనందరి కంటే పైన స్వతంత్ర శ్రేష్టత కలిగియున్నాడు, మరియు మనకు చాలా దగ్గరగాను సన్నిహితముగాను కూడా ఉన్నాడు. ఆయన అంతర్ వ్యాప్తిగా కూడా ఉన్నాడు.
>
> — డా. ఫిలిప్ రైకెన్

దేవుడు ఆయన సృష్టి కంటే వేరుగా ఎలా ఉన్నాడో మనము పరిగణించుచుండగా, ఆయన వ్యాప్తిచెందని గుణముల యొక్క గుర్తింపును మనము చూశాము. ఇప్పుడు, ఈ పాఠంలోని రెండవ ముఖ్య అంశము వైపుకు తిరుగుటకు మనము సిద్ధముగా ఉన్నాము: దేవుని వ్యాప్తిచెందని గుణములను ఆయన ఇతర పూర్ణతలతో సమాకలన చేయుట.

## సమాకలన

దేవుని వ్యాప్తి చెందని మరియు వ్యాప్తి చెందు గుణముల మధ్య భేదమును చూపుట క్రమబద్ధ వేదాంతవేత్తలకు ఒక అలవాటు అయిపోయింది. అయితే ఈ వ్యత్యాసము ఎంత ఉపయోగకరముగా ఉంటుంది అని అనేక మంది ప్రశ్నించారు కూడా. లేఖనములు ఈ దైవిక గుణములను శ్రేణులలో విభజించవు. వాస్తవానికి, మనము ముందు చూడబోవుతున్నట్లు, బైబిలు రచయితలు దైవిక గుణములన్నిటిని దగ్గరగా అల్లుకున్నవిగా పరిగణించారు. కాబట్టి, దేవుడు ఆయన సృష్టి నుండి వేరుగా ఎలా ఉన్నాడో మనము తెలుసుకొనగోరిన యెడల, ఆయన తన గుణములన్నిటిలోను మన కంటే భిన్నముగా ఉన్నాడని మనము చూడాలి. మరొక మాటలో, ఎలాంటి పోలికలేకుండా, కేవలం కొన్ని విషయములలో కాదు గాని, ఆయన దైవిక సారము యొక్క *ప్రతి కోణములో* కూడా దేవుడు స్వతంత్ర శ్రేష్టత కలిగియున్నాడు.

ఆయన ఇతర పూర్ణతలతో దేవుని వ్యాప్తి చెందని గుణముల యొక్క సమాకలనను మనము మూడు దశలలో చూద్దాము. మొదటిగా, దేవుని గుణములను సమాకలన చేయుటకు బైబిలు పునాదిని మనము చూద్దాము. రెండవదిగా, ఈ విషయములను గూర్చి ఇవాంజెలికల్ క్రైస్తవుల మధ్య ఉన్న వేదాంతశాస్త్ర వ్యత్యాసమును చూద్దాము. మరియు మూడవదిగా, దేవుని గుణములన్నిటిని సమాకలన చేయుటకు అవసరమైన బైబిలు దృష్టికోణము వైశాల్యమును మనము పరిశీలన చేద్దాము. దేవుని గుణములను సమాకలన చేయుటకు బైబిలు పునాదితో మనము మొదలుపెట్టుదాము.

### బైబిలు పునాది

దేవుని గుణములను సమాకలన చేయుట అనునది పురాతన క్రైస్తవ సిద్ధాంతమైన “దేవుని సరళత”ను పోలినదిగా ఉన్నది. ఆయనను అర్థం చేసుకొనుట చాలా సరళము అను విధముగా దేవుడు

సరళముగా లేడు. దేవుని సరళతను గూర్చి వేదాంతవేత్తలు మాట్లాడునప్పుడు, దేవుని యొక్క సారము అనేక భాగాలుగా లేదని వారి అర్థము; అది విభజింపబడిలేదు. *ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* యొక్క మొదటి వ్యాసము చెబుతున్నట్లు, దేవుడు "భాగములు లేనివాడు." *బెల్జిక్ కన్ఫెషన్* యొక్క మొదటి వ్యాసము చెబుతున్నట్లు, దేవుడు "ఏక ... సరళ ఆత్మీయ ఉనికి."

> సరళత సిద్ధాంతము శతాబ్దముల తరబడి వాదించబడుచున్నది. దీని అర్థము దేవునికి వ్యక్తిత్వము లేదని, చలనము లేదని, క్రియాశీలత లేదని, గుణములు లేవని కాదు. దీని అర్థము ఆయన గుణములు లేని ప్లాటోవాద మూర్తిమత్వమును విధముగా సరళమైనవాడని కాదు. నేను ఈ విధముగా చెప్పగలిగితే, ఆయన ఒక రకమైన మూర్తిమత్వమని దీని అర్థము. ఆయన ఆయనకు బయట ఉన్న దేనిని కూడా ఆయనలో విలీనం చేసుకోడు. ఆయన పలు ముక్కల యొక్క సేకరణ కాదు. కొంత మంది వేదాంతవేత్తలు ఆలోచించునట్లు ఆయన అనేక భాగముల మిశ్రమము యొక్క కలయిక కాదు. కాబట్టి, బైబిలు చెబుతున్న ప్రకారం, దేవుడు ఆత్మయైయున్నాడు. నిర్వచనము ప్రకారం ఆత్మ ఒక సరళమైన మూర్తిమత్వమేగాని, సేకరించబడిన, క్లిష్టమైన, బహుదేవతవాదము కాదు. మరియు, ఇది మనందరికి గొప్ప ఆదరణ కలిగించు సిద్ధాంతము ఎందుకంటే మన దేవుడు పవిత్రుడని దీని అర్థము; ఆయన అనేక వస్తువులు ఆయన ఉనికిలో కలగలపబడిన ఒక సంకలనం కాదు... కాబట్టి, దీని అర్థము ఆయన సరళమైనవాడు లేక ఏ ఆసక్తి లేక కుతూహలం లేక వ్యక్తిత్వము లేక ప్రేమ లేక గుణములు లేనివాడని కాదుగాని, ఆయన ఉనికి అనేక భాగముల యొక్క కలయిక కాదని అర్థము. ఆయన స్వచ్ఛమైన ఆత్మ.
>
> — డా. విలియం ఎడ్గార్

సంఘ పితరుల కాలములో మరియు మధ్యకాలిక యుగములో, ఖ్యాతిగడించిన క్రైస్తవ వేదాంతవేత్తల మీద గ్రీకు తత్వవాదముల యొక్క ప్రభావము దేవుని సరళత సిద్ధాంతమును ఉద్ఘాటించుట సులభతరము చేస్తుంది. దేవుని గూర్చి గ్రీకు అభిప్రాయములు దేవుని యొక్క సంపూర్ణ ఐక్యత లేక ఏకత్వమును ఉద్ఘాటించాయి. మరియు ఈ సందర్భము లేఖనములలో ఈ అంశము మీద శ్రద్ధగల ధ్యాసను ఉంచునట్లు బైబిలు అనువాదకులను పురికొల్పింది. కాని ఈ మధ్య కాలములో, గ్రీకు తత్వవాదముల యొక్క ప్రభావము సన్నగిల్లిన తరువాత, లేఖనములు దేవుని సారము యొక్క సరళత లేక ఐక్యతను గూర్చి బోధించుచున్నాయి అను విషయమును అనేకమంది ఖ్యాతిగడించిన వేదాంతవేత్తలు సందేహించారు. కాబట్టి, ఈ సిద్ధాంతము యొక్క బైబిలు పునాదిని నిర్థారించుట ఎంతో ప్రాముఖ్యమైయ్యింది. దేవుని సరళత మీద నమ్మకమును సమర్థించుటకు ద్వితీ. 6:4లో మోషే యొక్క సుపరిచితమైన మాటలను తరచుగా ఉపయోగిస్తారు. అక్కడ ఇలా చదువుతాము:

> ఇశ్రాయేలూ వినుము: మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా (ద్వితీ. 6:4).

ఆధునిక అనువాదకులు అనేక ప్రత్యామ్నాయ అనువాదములను అందించారు: “మన దేవుడైన యెహోవా ఒకే దేవుడు”; “యెహోవాయే మన దేవుడు, యెహోవా ఒక్కడే”; లేక “యెహోవా మన దేవుడు, యెహోవా మాత్రమే.”

ఈ వాక్యభాగములో దేవుని యొక్క సరళతను చూడనివారు ఈ వాక్యభాగము వేరొక దేవుడు గాక యెహోవాను మాత్రమే ఆరాధన చేయమని ఇశ్రాయేలుకు పిలుపునిస్తుంది అని వాదిస్తారు. అయితే, “అద్వితీయుడగు యెహోవా” అను మాట యొక్క సాంప్రదాయిక అనువాదము దేవుని యొక్క ఐక్యత లేక ఏకతను సూచిస్తుంది. హెబ్రీ వ్యాకరణము ఈ రెండు సాధ్యతలను సమర్థిస్తున్నప్పటికీ, మోషే తరువాత దానిని చెప్పగోరాడని ఆలోచించుటకు మంచి కారణమున్నది.

సాంప్రదాయిక అనువాదమును సమర్థిస్తూ మనము అనేక విషయములను చెప్పవచ్చు. కాని, ఈ విధంగా చెబితే సరిపోతుంది: ద్వితియోపదేశకాండములో, దేవునికి నమ్మకస్తులుగా ఉండమని మరియు ఇతర దేవతల తట్టు తిరగవద్దని మోషే ఇశ్రాయేలుకు పిలుపునిచ్చాడు. కొన్ని సార్లు ఇశ్రాయేలీయులు దేవుని పూర్తిగా తృణీకరించి ఇతర దేశముల దేవతలను ఆరాధిస్తూ విగ్రహారాధన చేయుటకు పురికొల్పబడిరని మనకు తెలుసు. అయితే చాలా సార్లు, ఇశ్రాయేలీయులు మత మిళితవాదములో పడిపోయి, ఇతర దేశములు మరియు మతముల యొక్క ఆచారములు మరియు నమ్మకములను తమ నమ్మకములతో కలిపేవారు. ఈ ఇతర దేశములు తమ దేవతలైన, బయలు, అషేర మరియు ఇతర దేవతలను బహువచనములలో సంబోధించేవారు, ఎందుకంటే తమ దేవతలు వేర్వేరు స్థలముల వలె విభజించబడినవని వారు నమ్మేవారు. వారు ఈ దేవతలను ఒక చోట ఒక విధముగాను వేరొక చోట వేరొక విధముగాను సంబోధించేవారు.

దీనికి భిన్నముగా, దేవుడు అభిషేకించిన ఒక్క స్థలములో మాత్రమే దేవుని ఆరాధించాలని మోషే ఇశ్రాయేలుకు మరలా మరలా బోధించాడు. ఇతర దేశముల దేవతలకు భిన్నముగా, “యెహోవా అద్వితీయుడు” గనుక ఆయన ఒక స్థానము నుండి మరొక స్థానమునకు భాగములుగా విభజించబడలేడు. ఈ విధంగా, ద్వితీ. 6:4 క్రైస్తవ సిద్ధాంతమైన దేవుని సరళతకు, అనగా దేవుడు భాగములుగా విభజింపబడలేదు అనే సత్యమునకు, పునాదిని వేస్తుంది. యాకోబు 2:19 యొక్క అక్షరార్థ అనువాదములో, ఇలా చెప్పినప్పుడు యాకోబు ద్వితీ. 6:4లోని అవగాహనను నిర్ధారిస్తున్నాడు:

> దేవుడొక్కడే అని నీవు నమ్ముచున్నావు. ఆలాగునమ్ముట మంచిదే (యాకోబు 2:19).

కొన్ని అనువాదములు అనువదించునట్లు “*ఒకే దేవుడు ఉన్నాడని* మీరు నమ్ముతున్నారు” అని యాకోబు వ్రాయలేదు. “దేవుడు అద్వితీయుడని మీరు నమ్ముతున్నారు” అని అతడు వ్రాశాడు. ఈ విధముగా, ద్వితీ. 6:4 దేవుని యొక్క ఏకత్వము, ఐక్యత, మరియు సరళతను బోధిస్తుందని యాకోబు నిర్ధారించాడు.

బైబిలు సిద్ధాంతమైన దైవిక సరళత అనునది దేవుని గూర్చిన వేదాంతశాస్త్రము మీద అనేక పరిణామములను చూపుతుంది. కాని మనము ఇక్కడ చూచునట్లు, దేవుని గుణముల సమాకలనను విశదపరచుటకు బైబిలు పునాదిని ఈ సిద్ధాంతము స్థాపిస్తుంది. దేవుని పూర్ణతలు దేవునిలో అనేక

భాగములు కావు. అవి సంపూర్ణ ఐక్యత, పరస్పర అల్లిక కలిగిన ఆయన ఏక సారము యొక్క గుణములు.

దేవుని గుణముల సమాకలనకు బైబిలు పునాదిని దృష్టిలో ఉంచుకొని, మనము ఇప్పుడు రెండవ విషయమును చూడవలెను: దేవుని వ్యాప్తి చెందు మరియు వ్యాప్తి చెందని పూర్ణతలను సమాకలన చేయుటకు గల ఇవాంజెలికల్ పద్ధతుల యొక్క వేదాంతశాస్త్ర వ్యత్యాసము.

## వేదాంతశాస్త్ర వ్యత్యాసము

ఈ పాఠంలో ఇంతకు మునుపు మనము చూసినట్లు, దేవుని యొక్క వ్యాప్తి చెందని గుణములను క్రోడీకరించుటకు ఇవాంజెలికల్ క్రైస్తవులు అనేక రకముల పదములను ఉపయోగించినప్పటికీ, వాటిలో గొప్ప ఐక్యత కూడా కనిపిస్తుంది. అనేక విధాలుగా, దేవుని వ్యాప్తి చెందని గుణములను ఆయన వ్యాప్తి చెందు గుణములతో సమాకలన చేయుటలో కూడా ఇలాంటి విషయమే సత్యమైయున్నది. ఈ సమాకలన అనేక విధములుగా వ్యక్తపరచబడినది. అయినను, ఎంతో కొంత వరకు, ఇవాంజెలికల్ క్రైస్తవులు ఈ రెండు గుణముల శ్రేణులను సమాకలన చేయు విలువను తరచుగా ఉద్ఘాటించారు.

ఇవాంజెలికల్ క్రైస్తవుల మధ్య ఈ వేదాంతశాస్త్ర వ్యత్యాసమును విశదపరచుటకు, మనము ఇంతకు మునుపు ప్రస్తావించిన మూడు ప్రతులను మరలా ఒకసారి చూద్దాము. మొదట మనము *ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* ను చూద్దాము. తరువాత *బెల్జిక్ కన్ఫెషన్* ను చూద్దాము. మరియు మూడవదిగా, మనము *వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం* గూర్చి చర్చించుటకు సమయమును కేటాయించుదాము. మొదట, *ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* ను చూద్దాము.

### ఆగ్స్బర్గ్ కన్ఫెషన్

*ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* యొక్క మొదటి వ్యాసము దేవుని ఈ క్రింది విధముగా సంబోధిస్తుంది అని మీకు జ్ఞాపకముండవచ్చు:

> **ఆయన నిత్యమైన, శరీరము లేని, భాగములు లేని, అమితమైన శక్తి, జ్ఞానము మరియు మంచితనముగలవాడు.**

మనము ఇంతకు ముందు ప్రస్తావించినట్లు, నిత్యమైన, శరీరము లేని, భాగములు లేని మరియు అమితమైన అను పదములు తరచుగా దేవుని వ్యాప్తి చెందని గుణములతో అనుబంధం కలిగియుంటాయి ఎందుకంటే ఈ విధాలుగా ఆయన ఆయన సృష్టి నుండి వేరుగా ఉన్నాడు. చివరి మూడు పదాలైన శక్తి, జ్ఞానము, మరియు మంచితనము దేవుని యొక్క వ్యాప్తి చెందు గుణములుగా సాధారణంగా నిర్వచించబడతాయి, ఎందుకంటే సృష్టములుగా మనము దేవుని యొక్క ఈ గుణములను పంచుకోవచ్చు.

అయితే *కన్ఫెషన్* ఈ విభాగములను సంపూర్ణంగా వేరుగా పరిగణించదని గమనించండి. అది కేవలం దేవుని శక్తి, జ్ఞానం మరియు మంచితనమును గూర్చి మాట్లాడదు. అయితే, అది "అమితమైన" — లేక ల్యాటిన్ భాషలో ఇమ్మెన్సెస్ — అనే విశేషణమును జోడిస్తుంది. ల్యాటిన్ భాష యొక్క

వ్యాక్యరణము దేవుడు ఆయన శక్తిలో అమితమైనవాడు, జ్ఞానములో అమితమైనవాడు, మరియు మంచితనములో అమితమైనవాడు అని సూచిస్తుంది.

ఈ విధంగా, *ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* దేవుని యొక్క అమితత్వము *గుండా,* ఆయన అపరిమితమైనవాడను సత్యము గుండా చూస్తుంది, మరియు ఆయన శక్తిని, జ్ఞానమును మరియు మంచితనమును *ఆయన అమితత్వ వెలుగులో* పరిగణిస్తుంది. మరియు ఈ విధముగా చేయుట ద్వారా, దేవుని వ్యాప్తి చెందని గుణమైన అమితత్వము ఆయన వ్యాప్తి చెందు గుణములతో పూర్తిగా సమాకాలన చేయబడాలని *కన్ఫెషన్* ఒప్పుకొంటుంది.

*ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* లో మనము ఇప్పటి వరకు చూసిన వాటిని *బెల్జిక్ కన్ఫెషన్* యొక్క మొదటి వ్యాసముతో పోల్చుట ద్వారా దేవుని గుణముల యొక్క వేదాంతశాస్త్ర వ్యత్యాసమును మనము చూడవచ్చు.

## బెల్జిక్ కన్ఫెషన్

*బెల్జిక్ కన్ఫెషన్* దేవుని గూర్చి ఇలా చెబుతుంది:

> నిత్యుడు, ఊహకు అందనివాడు, అదృశ్యమైనవాడు, మార్పులేనివాడు, అమితమైనవాడు, సర్వశక్తిగలవాడు, సర్వ జ్ఞాని, నీతిమంతుడు, [మరియు] మంచివాడు.

చాలా సార్లు నిత్యమైన, ఊహకు అందని, అదృశ్యమైన, మార్పులేని మరియు అమితమైన అను పదములు వ్యాప్తి చెందని గుణములుగా పరిగణించబడతాయని మనము ఇంతకు ముందే ప్రస్తావించాము. మరియు చివరి నాలుగు పదములు దేవుని యొక్క వ్యాప్తి చెందు గుణములతో సర్వసాధారణముగా అనుబంధపరచబడతాయి. అయితే ఈ ఆఖరి నాలుగు గుణములు కేవలము "బలమైన, జ్ఞానము, నీతి మరియు మంచితనము" అని మాత్రమే వ్రాయబడలేదని గమనించండి. మన సాధారణ ఆజ్ఞల ఆంగ్ల అనువాదము దీనిని స్పష్టపరచనప్పటికీ, మూల ఫ్రెంచ్ భాష ఇక్కడ "*టౌట్ పుయిస్సంట్*" అనే పదమును ఉపయోగిస్తుంది, దీని అర్థము "సంపూర్ణముగా లేక పరిపూర్ణముగా బలమైన," మరియు "*టౌట్ సెజ్*" అనే పదమును ఉపయోగిస్తుంది, దీని అర్థము "సంపూర్ణంగా లేక పరిపూర్ణంగా జ్ఞాని." దీనికి తోడు, "*టౌట్*" అనే విశేషణమును "నీతిగల" మరియు "మంచి" అను మాటలకు కూడా ఉపయోగించవచ్చు, మరియు వాటిని మనము "సంపూర్ణ నీతి" మరియు "సంపూర్ణమైన మంచి" అని అనువదించవచ్చు.

*ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* వలెనె, *బెల్జిక్ కన్ఫెషన్* కూడా దేవుడు అమితమైనవాడు అనే సత్యము *గుండా* చూచి, ఆయన బలము, జ్ఞానము, నీతి మరియు మంచితనమును ఆయన అమితత్వ వెలుగులో పరిగణిస్తుంది. *బెల్జిక్ కన్ఫెషన్ ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* ఉపయోగించిన పదములను మరియు విభజనలను ఉన్నవి ఉన్నట్లుగా ఉపయోగించనప్పటికీ, వాటి మధ్య మనము సమాంతరతలను చూడవచ్చు.

*ఆగ్స్బర్గ్ కన్ఫెషన్* మరియు *బెల్జిక్ కన్ఫెషన్* లో మనము చూసిన వేదాంతశాస్త్ర వ్యత్యాసమును మనస్సులో ఉంచుకొని, *వెస్ట్మి నిస్టర్ షార్టర్ కేటకిజంలో* కనిపించు సమాకలన యొక్క మరింత క్షుణ్ణమైన వివరణను చూద్దాము.

### వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం

మీకు జ్ఞాపకమున్నట్లయితే, *వెస్ట్మినిస్టర్* లోని నాల్గవ ప్రశ్న యొక్క జవాబు ఈ కథనముతో ఆరంభమవుతుంది:

> దేవుడు ఆత్మయైయున్నాడు.

తరువాత అది ఆత్మగా దేవుని యొక్క మూడు వ్యాప్తి చెందని గుణములను ఇస్తుంది:

> అమితమైన, నిత్యమైన మరియు మార్పులేని

ఈ వ్యాప్తిచెందని గుణములను గూర్చి తటస్థంగా ఆలోచించుటకు మనకు అనుమతి ఇవ్వకుండా, ఈ మూడు కూడా దేవుని విషయములో సత్యమని *వెస్ట్మినిస్టర్* వివరిస్తుంది:

> ఆయన ఉనికిలో, జ్ఞానములో, శక్తిలో, పరిశుద్ధతలో, నీతిలో, మంచితనములో మరియు సత్యములో.

దేవుని గుణములను సమాకలన చేయుటకు *వెస్ట్మినిస్టర్ కేటకిజం* యొక్క ప్రణాళిక అనేక లాభములను ఇస్తుంది. ఆరంభించుటకు, దేవుని యొక్క వ్యాప్తి చెందని గుణములను క్రోడీకరించుటకు అది మూడు విశాలమైన వర్గములను ఉపయోగిస్తుంది. దేవుడు ఆయన సృష్టి కంటే వేరుగా ఎలా ఉన్నాడు? ఆయన "అమితమైనవాడు, నిత్యుడు మరియు మార్పులేనివాడు." తరువాత *కేటకిజం* ఈ మూడు కిటికీలు, లేక గుణముల *గుండా* ఆయన వ్యాప్తి చెందు గుణముల వైపు చూస్తూ, దేవుడు అమితమైనవానిగాను, నిత్యునిగాను మరియు మార్పుచెందనివానిగాను ఎలా ఉన్నాడు అనే ప్రశ్నకు జవాబునిస్తుంది. దేవుడు "ఆయన ఉనికి, జ్ఞానము, శక్తి, పరిశుద్ధత, న్యాయము, మంచితనము మరియు సత్యము"లో అమితమైనవాడు. దేవుడు "ఆయన ఉనికి, జ్ఞానము, శక్తి, పరిశుద్ధత, న్యాయము, మంచితనము మరియు సత్యము"లో నిత్యుడు. దేవుడు "ఆయన ఉనికి, జ్ఞానము, శక్తి, పరిశుద్ధత, న్యాయము, మంచితనము మరియు సత్యము"లో మారనివాడు. ఈ విధంగా, *వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం* దేవుని వ్యాప్తి చెందని గుణములను వ్యాప్తి చెందు పూర్ణతలతో సంపూర్ణముగా సమాకలన చేయు ఒక క్రమబద్ధమైన మార్గమును ఇస్తుంది.

ఇప్పటి వరకు మనము బైబిలు పునాది మరియు వేదాంతశాస్త్ర వ్యత్యాసము ద్వారా ఈ విభాగములో ఇవాంజెలికల్ క్రైస్తవుల మధ్య దేవుని వ్యాప్తి చెందని గుణములు ఆయన ఇతర గుణములతో సమాకలన చేయు విధానమును చూశాము కాబట్టి, ఇప్పుడు ఈ అంశములను చర్చించుటకు బైబిలు దృష్టికోణముల వైశాల్యమును పరిగణించుటలోని విలువను మనము చూద్దాము.

## బైబిలు దృష్టికోణములు

ఈ పాఠంలో మనము ఇప్పటి వరకు చెప్పిన ప్రతిది "దేవుడు ఆయన సృష్టి నుండి వేరుగా ఎలా ఉన్నాడు?" అనే ప్రశ్నకు జావాబు ఇచ్చుటలో సహకరించునట్లు రూపొందించబడినది. మరియు మనము సూచించినట్లుగా, దేవుడు ఆయన పూర్ణతలన్నిటిలో సృష్టికి భిన్నముగా ఉన్నాడు. లేఖనములు ఈ

దశలో చూచుటకు మనకు అనేక మార్గములను ఇస్తాయి కాబట్టి, మనము వీటిలో కొన్ని బైబిలు దృష్టికోణములను మాత్రమే చూడగలము. అయితే ముఖ్యమైన విషయము ఇది: బైబిలు బోధించు విషయములను సంపూర్ణంగా మనము పరిగణించినప్పుడు, కొన్ని మాత్రమే గాక దేవుని గుణములు *అన్ని* కూడా వ్యాప్తి చెందనివని మనకు మరి ఎక్కువగా స్పష్టమవుతుంది.

*వెస్ట్మి నిస్టర్ షార్టర్ కేటకిజం* లోని నాల్గవ ప్రశ్నోత్తరము యొక్క ప్రణాళికను అనుసరిస్తూ మన మనస్సులో ఏమున్నదో ఉదాహరిద్దాము. మనము ఇంతకు ముందు ప్రస్తావించినట్లు, దేవుడు అమితమైనవాడని, నిత్యుడని మరియు మార్పుచెందనివాడని అది గుర్తించు *ప్రతి* వ్యాప్తి చెందు గుణములో తెలియజేయుట ద్వారా *కేటకిజం* ఈ విషయములను క్రమపరుస్తుంది.

దేవుని గుణములను సమాకలన చేయుటకు బైబిలు దృష్టికోణముల వైశాల్యమును చూచుటకు, దేవుని యొక్క మూర్తిమత్వము లేక ఉనికితో ఆరంభించి *కేటకిజం* ఇచ్చుచున్న ఏడు వ్యాప్తిచెందు గుణములను మనము పరిగణించుదాము.

## ఉనికి

అనేక విధములుగా, దేవుని ఉనికి లేక స్థితి అనేది వ్యాప్తి చెందు గుణము, లేక దేవుని సృష్టితో పంచుకొనదగినది. దేవుడు సృష్టించిన ప్రతిది, మానవులతో సహా ఉనికిలో ఉన్నదని మనకు తెలుసు. కాని దేవుని ఉనికికి మన ఉనికికి మధ్య ఉన్న ముఖ్యమైన భేదమును గుర్తించుటలో మనము విఫలమైతే దేవుని ఉనికి యొక్క మహిమను అర్థము చేసుకొనుటలో కూడా విఫలమవుతాము. మన ఉనికి మితమైనది, అనిత్యమైనది మరియు మార్పు చెందునది, కాని దేవుని ఉనికి అమితమైనది, నిత్యమైనది మరియు మార్పు చెందనిది.

సాంప్రదాయిక క్రమబద్ధ వేదాంతశాస్త్రములో దేవుని ఉనికి మరియు సృష్టికి మధ్య ఉన్న భేదము ముఖ్యముగా రెండు మార్గములలో ఎత్తి చూపబడినది. క్రమబద్ధ వేదాంతవేత్తలు దేవుని "అపారత్వము" మరియు ఆయన "సర్వవ్యాప్తి"ని గూర్చి మాట్లాడారు.

ఒక వైపు, దేవుని యొక్క అపారత్వము సృష్టికి ఆవల ఆయన అమితమైన, నిత్యమైన మరియు మార్పు చెందని ఉనికి. 1 రాజులు 8:27లో, సొలొమోను దేవాలయమును ప్రతిష్ఠించినప్పుడు, లేఖనములో ఉన్న ప్రతి విషయమును క్రోడీకరించు ఒక రమ్యమైన వేదాంతశాస్త్ర పుర్వాలోచనను అతడు ఉద్ఘాటించాడు. అతడు ఇలా అన్నాడు, "ఆకాశ మహాకాశములు సహితము నిన్ను [దేవుని] పట్టజాలవు." దేవుడు ఆయన సృష్టికి భిన్నముగా ఉన్నాడు అనగా ఆయన ఉనికి కేవలం సృష్టికి మాత్రమే పరిమితమైలేదు. సృష్టికి ముందు ఆయన ఉన్నాడు, ఇప్పుడు కూడా ఆయన ఎలాంటి పరిమితులు లేకుండా ఉన్నాడు, మరియు ఆయన సృష్టి అంతటి కంటే ఆవల ఎల్లప్పుడు ఉనికిలో ఉంటాడు.

మరొక ప్రక్క, దేవుని యొక్క సర్వవ్యాప్తిని సృష్టి యంతటిలో ఆయన ఉనికి అని నిర్వచించవచ్చు. మితమైన, కాల-పరిమితి గల, మార్పు చెందు సృష్టి యొక్క ప్రతి కోణమునకు భిన్నముగా దేవుడు అన్ని చోట్ల వ్యాప్తి చెంది ఉంటాడని క్రమబద్ధ వేదాంతవేత్తలు తెలియజేస్తారు. యిర్మీయా 23:24లో దేవుడు సెలవిచ్చుచున్నట్లు, "నేను భూమ్యా కాశముల యందంతట నున్నవాడను కానా?" బైబిలు విశ్వాసమునకు దేవుని యొక్క సర్వజ్ఞత మీద నమ్మకముంచుట ఎంత ప్రాముఖ్యమైన విషయమంటే



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అపొ 17:28లో గ్రీకు కవులతో సమ్మతిస్తూ పౌలు ఇలా అంటున్నాడు, "మనమాయనయందు [దేవుని] బ్రదుకుచున్నాము, చలించు చున్నాము, ఉనికి కలిగియున్నాము." కీర్తనలు 139:7-10; యెషయా 66:1; మరియు అపొ. 7:48-49 వంటి అనేక వాక్యభాగములు కూడా దేవుని యొక్క సర్వవ్యాప్తిని గూర్చి మాట్లాడతాయి.

> దేవుని సర్వవ్యాప్తి అనే సిద్ధాంతము నిర్మించబడిన ఒక ఉత్తమమైన వాక్యభాగము... అపొ. 17:24-28, అక్కడ పౌలు ఏథెస్సులో మాట్లాడుతున్నాడు మరియు దేవుడు అక్కడ ఉన్న అన్యజనులతో కూడా మాట్లాడు విధమును చూసి ఆశ్చర్యపోయాడు. మరియు, అతని వివరణలో, దేవుడు కేవలం యూదులకు మాత్రమే దేవుడు కాదని వివరించుచున్నాడు; దేవుడు భూమి మీద ఉన్న జనులందరికీ దేవుడు. తరువాత అతడు విశ్వమంతటిని గూర్చి మాట్లాడతాడు. మరియు తరువాత దేవుని గూర్చి అతడు ఈ విధంగా అంటాడు: దేవుడు మనలో ఎవ్వరికిని ఎన్నడును దూరముగా లేడు, అది అన్యుడు కావచ్చు లేక యూదుడు కావచ్చు... వాస్తవానికి, ఆయన మనము జీవించు మరియు చలనము పొందు మరియు ఉనికిని కలిగియుండు దేవుడు. అనగా, ఆయన అన్ని చోట్ల ఉన్నాడు... అపొ. 17:24-28ని పోలియున్న మరొక వాక్యభాగము యిర్మీయా 23:23-24, మరియు అక్కడ దేవుని నుండి నీవు ఎక్కడికి పారిపోలేవు అనే బిందువు కనిపిస్తుంది. దాగుకొను స్థలము లేదు. నీవు పరిగెత్తవచ్చుగాని, దాగుకొనలేవు. మరియు యిర్మీయా ఇలా చెప్పుటకు ఒక కారణము దేవుడు భూమినంతటిని నింపుట.
>
> — డా. ఆర్. టాడ్ మాన్గం

దేవుని ఉనికితో పాటుగా, దేవుని జ్ఞానము యొక్క అమితత్వమును, నిత్యత్వమును మరియు మార్పులేనితనమును *షార్టర్ కేటకిజం* ఉద్ఘాటిస్తుంది.

## జ్ఞానము

అనేక విధాలుగా, జ్ఞానము అనేది దేవుని యొక్క హేతువాద సృష్టములు పంచుకొను దేవుని యొక్క వ్యాప్తి చెందు గుణమైయున్నది. కాని మనము ఎంత జ్ఞానమును కలిగియున్నను, మన జ్ఞానము పరిమితమైనదని, అనిత్యమైనదని మరియు మార్పుచెందునదని లేఖనము మరియు సాధారణ ప్రత్యక్షత స్పష్టము చేస్తాయి. కాబట్టి, సృష్టికి దేవుడు వేరుగా ఉండు ఒక మార్గము ఆయన కలిగియున్న జ్ఞానము అమితముగాను, నిత్యమైనదిగాను మరియు మార్పుచెందనిదిగాను ఉండుట.

సాంప్రదాయిక క్రమబద్ధ వేదాంతవేత్తలు దేవుని యొక్క సర్వజ్ఞత మరియు ఆయన ఊహకు అందని గుణమును ప్రస్తావించుట ద్వారా దేవుని జ్ఞానము యొక్క వ్యాప్తిచెందని కోణములను వక్కాణిస్తారు.

దేవుని యొక్క సర్వజ్ఞత అనగా దేవుడు సమస్త విషయములను గూర్చిన జ్ఞానమును కలిగియున్నాడను సత్యము. యోబు 37:16 దేవుని యొక్క "పరిపూర్ణ జ్ఞానము"ను గూర్చి మాట్లాడుతుంది. "ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు" అని హెబ్రీ. 4:13 చెబుతుంది. "[ప్రజలు] చేయు ప్రతిదానిని [దేవుడు] విచారించువాడు" — లేక అర్థము చేసుకొనువాడు — అని కీర్తనలు 33:15 తెలియజేస్తుంది. దేవునికి తెలిసిన మరియు మనకు తెలియని అనేక విషయములను చూపుట ద్వారా దేవుని యొక్క సర్వజ్ఞతను అనేక లేఖన భాగములు ఉదాహరిస్తాయి. ఉదాహరణకు, యిర్మీయా 23:24లో, దేవుడు ఇలా అడుగుతాడు, "నాకు కనబడకుండ రహస్య స్థలములలో దాగగలవాడెవడైనకలడా?"

దేవుని యొక్క ఊహకు అందని గుణమును గూర్చిన సిద్ధాంతములో కూడా దేవుని జ్ఞానము యొక్క వ్యాప్తి చెందని స్వభావము వక్కాణింపబడింది. దేవుని మనస్సును గూర్చి మనము ఏమియు తెలుసుకోలేము అని ఈ పదము యొక్క అర్థము కాదు. బదులుగా, ఆయన బయలుపరచిన కొలది ఆయన ఆలోచనలలో కొన్ని భాగములను మనము తెలుసుకోగలము. అయితే దేవుని జ్ఞానము ఏ విధంగా వ్యాప్తి చెందనిది అంటే ఆయన ఆలోచనలను మనము పూర్తిగా తెలుసుకోలేము. రోమా. 11:33లో పౌలు చెప్పినట్లు, దేవుని తీర్పులు మరియు మార్గములు "శోధింపనెంతో అశక్యములు . . . అగమ్యములు." "దేవుని గూఢాంశములను మనము తెలిసికొనలేమని" యోబు 11:7 ప్రకటిస్తుంది. "ఇట్టి [దేవుని] తెలివి నాకు మించినది . . ." అని కీర్తనలు 139:6 ప్రకటిస్తుంది. 1 సమూ. 16:7; 1 దిన. 28:9; కీర్తనలు 139:1-4; మరియు యిర్మీయా 17:10 వంటి ఇతర సమాంతర లేఖన భాగములు కూడా దేవుడు సృష్టికి వేరుగా ఉన్న మార్గములలో ఒక మార్గము ఆయన జ్ఞానము అమితముగాను, నిత్యముగాను మరియు మార్పులేనిదిగా ఉండుట అని సూచిస్తాయి.

> దేవుని జ్ఞానము అనగా స్వతంత్ర శ్రేష్టత కలిగిన ఆలోచనలు, అనగా దేవునికి చెందిన, దేవునిలో నివసించు, ఆయన మనతో పంచుకోవాలని ఆశించు ఆలోచనలు. మరియు సత్యమేమనగా, మనము స్వతంత్ర శ్రేష్టతను గూర్చి ఆలోచన చేయునప్పుడు, అలాంటి జీవితమునే మనము జీవించాలని ఆయన కోరుచున్నాడు. కాని అది మన శక్తికి మించినది. కేవలం దేవుని కృప ద్వారా మాత్రమే అట్టి స్థాయిలో జీవించుటకు మనకు ఒక అవకాశము లభిస్తుంది... ఆ విధముగా జీవించుటకు, ఆ విధముగా ఆలోచించుటకు, మరియు "జ్ఞాన మార్గము ఇది" అని ఇతరులకు కూడా తెలియపరచుటకు మనకు ఈ దేవుని స్వతంత్ర శ్రేష్టత గల ఆలోచనలు కావాలి, మరియు ఆయన పరిశుద్ధాత్మ మనలో జీవించాలి.
>
> — డా. మ్యాట్ ఫ్రీడెమాన్

మూడవ స్థానములో, దేవుడు ఆయన ఉనికి మరియు జ్ఞానములో మాత్రమే గాక శక్తిలో కూడా అమితమైనవాడు, నిత్యుడు మరియు మార్పులేనివాడు.

## శక్తి

శక్తి అనునది సృష్టి పంచుకొను ఒక గుణము గనుక దేవుని శక్తి అనేక విధాలుగా వ్యాప్తి చెందునది అని లేఖనములు మరియు సాధారణ ప్రత్యక్షత రెండూ సూచిస్తాయి. అయితే సృష్టిలోని గొప్ప శక్తులు కూడా మితమైనవి, అనిత్యమైనవి మరియు మార్పు చెందునవి. కాబట్టి, దేవుని శక్తి వ్యాప్తిచెందనిదను మార్గములను కూడా లేఖనములు స్పష్టముగా బోధిస్తాయి.

దేవుని శక్తి మరియు సృష్టి మధ్య ఈ వ్యత్యాసము క్రమబద్ధ వేదాంతశాస్త్రములో దేవుని యొక్క "సర్వశక్తి" మరియు దేవుని "సార్వభౌమత" అను పదములలో ఎక్కువగా వ్యక్తపరచబడింది.

ఒకవైపు, దేవుని సర్వశక్తిని గూర్చి మనము మాట్లాడునప్పుడు, దేవుడు సర్వ-శక్తిమంతుడని మనము చెబుతున్నాము. ఉదాహరణకు, యోబు 42:2లో యోబు ఇలా అంటాడు, "నీవు సమస్తక్రియలను చేయగలవు." "తన కిచ్చవచ్చినట్లుగా సమస్తమును ఆయన చేయుచున్నాడు" అని కీర్తనలు 115:3 తెలియజేస్తుంది. "నీకు అసాధ్యమైనదేదియు లేదు" అని చెబుతూ యిర్మీయా 32:17 దేవుని స్తుతిస్తుంది. మత్తయి 19:26లో "దేవునికి సమస్తమును సాధ్యమని" యేసు తన శిష్యులకు పునఃనిశ్చయత కలుగజేశాడు.

ఇప్పుడు, మనమిక్కడ మరొక ముఖ్యమైన అర్హతను జోడించవలసియున్నది: దేవుని శక్తి ఆయన ఇతర గుణములకు ఎల్లప్పుడు తోడ్పడుతుంది. ఆయన సారములోను ఇతర పూర్ణతలకు విరుద్ధంగా అది కార్యములు చేయలేదు. ఉదాహరణకు, దేవుడు చేయలేని కొన్ని పనులను గూర్చి లేఖనములు స్పష్టముగా ప్రకటిస్తాయి. దేవుడు అబద్ధమాడలేడని, పాపము చేయలేడని, మారలేడని, లేక తనను తాను విసర్జించుకోలేడని సంఖ్యా. 23:19; 1 సమూ. 15:29; 2 తిమోతి 2:13; హెబ్రీ. 6:18; మరియు యాకోబు 1:13, 17 వంటి లేఖన భాగముల నుండి మనము నేర్చుకోవచ్చు. ఈ అర్హతను మనము దృష్టిలో ఉంచుకుంటే, ఆయన శక్తి అమితమైనది, నిత్యమైనది మరియు మార్పులేనిది అను విధముగా దేవుని సర్వశక్తిని గూర్చి మనము నిశ్చయత కలిగియుండవచ్చు.

> **దేవుడు కొన్ని పనులను చేయలేడని సూచించు బైబిలులోని కొన్ని లేఖన భాగములు దేవుని సర్వశక్తి యొక్క నిజమైన అర్థమును గూర్చి మాట్లాడుతున్నాయి... ఆయన కేవలం ఆయన స్వభావమునకు అనుగుణంగా ఉన్న పనులను మాత్రమే చేయగలడు. అబద్ధమాడుట ఆయన దైవిక గుణమునకు పూర్తిగా విరుద్ధముగా ఉన్నది. కాబట్టి దేవుడు చేయలేని కొన్ని పనులు ఉన్నాయి, కాని అవి పూర్తిగా దేవుని స్వభావమునకు ఆధీనములో ఉన్నాయి.**
>
> — రెవ. క్లెటే హాక్స్

మరొక వైపు, క్రమబద్ధ వేదాంతవేత్తలు దేవుని శక్తి యొక్క అమితమైన, నిత్యమైన మరియు మార్పులేని స్వభావమును "దేవుని సార్వభౌమత్వము"గా సంబోధిస్తారు. సులువైన మాటలలో, దేవుని సార్వభౌమత్వము అనగా సృష్టి పైన ఆయన కలిగియున్న సంపూర్ణ నియంత్రణ.

ఇప్పుడు, సృష్టి మీద దేవుడు కలిగియున్న సార్వభౌమత్వమును ఎలా ఉపయోగిస్తాడు అను విషయమును గూర్చి సంఘము యొక్క పలు శాఖలు అసమ్మతిని వ్యక్తపరచాయి. మరియు మనము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ విషయములను తరువాత పాఠములో చర్చిద్దాము. కాని ఈ సమయమందు, సమస్తమును శాసించుటకు దేవునికి అమితమైన, నిత్యమైన మరియు మార్పులేని శక్తి ఉన్నదని లేఖనములు బోధించుచున్న విషయమును గమనించాలి అంతే. 2 దిన. 20:6లో రాజైన యెహోషాపాతు ఇలా ప్రకటించాడు, "నీవు బాహుబలము గలవాడవు, పరాక్రమము గలవాడవు, నిన్నెదిరించుట కెవరికిని బలము చాలదు." లేక యోబు 42:2లో యోబు ఇలా అనుచున్నాడు, "నీవు ఉద్దేశించినది ఏదియు నిష్ఫలము కానేరదు." దానియేలు 4:35లో, దేవుడు "పరలోక సేనయెడలను భూనివాసులయెడలను తన చిత్తము చొప్పున జరిగించువాడు" అని రాజైన నెబుకద్నెజరు కూడా ఒప్పుకొనుచున్నాడు. ఎఫెసీ 1:12 ప్రకారం దేవుని యొక్క సార్వభౌమత్వము ఎంత వ్యాపించినదంటే, "ఆయన తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయముచొప్పున సమస్తకార్యములను జరిగించుచున్నాడు." మరియు "ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవి" గనుక గొప్ప శ్రమల కాలములో కూడా దేవుని సార్వభౌమత్వమును గూర్చి రోమా. 8:28 నిశ్చయపరుస్తుంది. ఇవి మరియు అనేక ఇతర లేఖన భాగములు దేవుని యొక్క సార్వభౌమత్వము అమితమైనదని, నిత్యమైనదని మరియు మార్పులేనిదని స్పష్టముగా సూచించుచున్నాయి.

దేవుని ఉనికి, జ్ఞానము మరియు శక్తిని గూర్చి చర్చించుటతో పాటుగా, వెస్ట్మి *నిస్టర్ షార్టర్ కేటకిజం* దేవుడు పరిశుద్ధతలో కూడా అమితమైనవాడని, నిత్యుడని మరియు మార్పుచెందని వాడని సూచిస్తుంది.

## పరిశుద్ధత

అనేక విధాలుగా, పరిశుద్ధత అనేది దేవుని యొక్క వ్యాప్తిచెందు గుణమే ఎందుకంటే అది సృష్టి యొక్క కొన్ని కోణముల ద్వారా పంచుకొనబడుతుంది. లేఖనములు తరచుగా స్థానములను, వస్తువులను, ఆత్మలను మరియు ప్రజలను పరిశుద్ధమైనవిగా సంబోధిస్తాయి. మనము "పరిశుద్ధ," "పవిత్రమైన" లేక "పవిత్రపరచబడిన" — హెబ్రీ భాషలో *కాదోష్ (שׁוֹדָק)* మరియు గ్రీకు భాషలో *హాగియోస్* (*ἅγιος*) — అని అనువదించు బైబిలు విశేషణముల యొక్క అర్థము "వేరుచేయబడుట" లేక "ప్రత్యేకపరచబడుట." అయితే సృష్టముల యొక్క పరిశుద్ధత మితమైనదని, అనిత్యమైనదని, మరియు మార్పుచెందునదని, మరియు దేవుని పరిశుద్ధత అమితమైనదని, నిత్యమైనదని, మరియు మార్పుచెందనిదని సాధారణ ప్రత్యక్షత మరియు లేఖనములు స్పష్టము చేస్తాయి.

క్రమబద్ధతలలో, దేవుని యొక్క నైతిక పరిశుద్ధత వైపుకు దృష్టిని ఆకర్షించుట ద్వారా వేదాంతవేత్తలు తరచుగా దేవుని పరిశుద్ధత యొక్క వ్యాప్తి చెందని గుణములను పరిగణిస్తుంటారు. వారు దివ్యమైన పరిశుద్ధత అని పిలువబడు దానిని కూడా ఎత్తి చూపుతుంటారు.

ఒక వైపు, దేవుని యొక్క నైతిక పరిశుద్ధత ఆయన చెడు అంతటికి దూరముగా ఉంటాడు అనే సత్యమును సూచిస్తుంది. కీర్తనలు 92:15లో ఇలా వ్రాయబడియున్నది, "ఆయనయందు ఏ చెడుతనమును లేదనియు." మరియు "పరిశుద్ధ దేవా . . . నీ కనుదృష్టి దుష్టత్వము చూడలేనంత నిష్కళంకమైనది గదా; బాధించువారుచేయు బాధను నీవు దృష్టింపజాలవు . . ." అని హబక్కూకు 1:12-13 తెలియజేస్తుంది. దేవుని నైతిక పవిత్రత బైబిలు విశ్వాసమునకు ఎంత ప్రాముఖ్యమంటే, దానిని గూర్చి

యాకోబు యాకోబు 1:13లో నిశ్చయతతో ఇలా వ్రాస్తున్నాడు, "దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు; ఆయన ఎవనిని శోధింపడు."

మరొక వైపు, లేఖనములు దేవుని దివ్యమైన పరిశుద్ధత అని పిలువబడు దాని వైపు కూడా దృష్టిని మళ్ళిస్తాయి. దేవుడు సమస్త సృష్టికి, ఆయన నైతికముగా పవిత్రమైన సృష్టములతో సహా, వేరుగా ఉన్నాడని ఈ పదజాలము సూచిస్తుంది.

> దేవుని నైతిక పరిశుద్ధత మరియు ఆయన అస్తిత్వ పరిశుద్ధత, లేక దివ్యమైన పరిశుద్ధతకు మధ్య ఉన్న తేడా, "పరిశుద్ధత" అను పదము యొక్క పురాతన ఆలోచన మీద, అనగా ముఖ్యముగా "ప్రత్యేకపరచబడుట" మీద ఆధారపడియుంటుంది. మరియు దేవుడు రెండు విషయముల నుండి వేరుగా ఉన్నాడు. మొదటిగా, ఆయన పాపుల నుండి ప్రత్యేకపరచబడ్డాడు. ఆయన పరిశుద్ధుడు; ఆయన ఎన్నడును పాపము చేయడు; ఆయన పరిపూర్ణమైన నీతి గలవాడు, మరియు ఈ విధంగా ఆయన పాపుల నుండి ప్రత్యేకపరచబడ్డాడు — నైతికముగా పూర్ణుడు, పవిత్రుడు, పరిశుద్ధుడు. అయితే రెండవ భావనలో కూడా దేవుడు పరిశుద్ధుడైయున్నాడు. అది, ఆయన మన కంటే ఉన్నతమైనవాడు; ఆయన మన కంటే వేరుగా ఉన్నాడు; ఆయన మన కంటే వేరైన స్వభావమును అస్తిత్వమును — ఉన్నత ఉనికి — కలిగియున్నాడు మరియు ఈ విధముగా కూడా ఆయన పరిశుద్ధుడే. ఆయన మార్గములు మరియు తలంపులు మన కంటే ఎంతో ఉన్నతమైనవి. కాబట్టి, దేవుడు పరిశుద్ధుడు, అనగా ఆయన ఉనికిలోను మరియు ఆయన స్వభావము యొక్క నీతిలోను ఆయన ప్రత్యేకపరచబడినవాడు.
>
> — రెవ. డెన్ హెండ్లే

దేవుని దివ్యమైన పరిశుద్ధత యెషయా 6:3లో అత్యంత స్పష్టముగా వర్ణించబడింది, అక్కడ సెరాపులు ఈ విధంగా కేకలు వేస్తున్నాయి:

> సైన్యములకధిపతియగు యెహోవా, పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు (యెషయా 6:3).

ఈ వాక్యభాగములో సెరాపులు, దేవుని సింహాసనము ఎదుట సేవ చేయు నైతికమైన పరిశుద్ధత గల జీవులు, దేవుడు మూడింతల పరిశుద్ధునిగా ఆరాధించబడాలని, ఆయన పరిశుద్ధతలో అత్యంత ఘనుడని తెలియజేయుచున్నాయి. దేవుని దివ్యమైన పరిశుద్ధత యొక్క ఇలాంటి వ్యక్తీకరణలే నిర్గమ. 15:11; 1 సమూ. 2:2; యెషయా 57:15; మరియు హోషేయా 11:9 వంటి వాక్య భాగాలలో కూడా కనిపిస్తాయి.

దేవుడు ఆయన ఉనికిలో, జ్ఞానములో, శక్తి మరియు పరిశుద్ధతలో మాత్రమే అమితమైనవాడు, నిత్యుడు మరియు మార్పులేనివాడు కాదుగాని, ఈ వ్యాప్తి చెందని గుణములు ఆయన న్యాయములో కూడా కనిపిస్తాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## న్యాయము

అనేక విధాలుగా, న్యాయము అనునది వ్యాప్తి చెందు గుణమని సాధారణ మరియు విశేష ప్రత్యక్షతలు రెండు సూచిస్తాయి ఎందుకంటే నైతిక జీవులు, ముఖ్యముగా మానవులు, నీతి న్యాయములు కలిగియుండగలరు. దేవుని న్యాయము అనే ఆలోచన తరచుగా *సద్దిక్* (*צַדִּיק*)అను హెబ్రీ పదముల గుంపునకు సంబంధించిన పదము ద్వారా, మరియు *డికయియోసునె* (*δικαιοσύνη*) అను గ్రీకు పదముల గుంపునకు సంబంధించిన పదము ద్వారా వ్యక్తపరచబడింది. మనము ఈ పదములను సాధారణంగా "నీతి" లేక "న్యాయము" అని అనువదిస్తాము. అయితే, మానవ నీతి న్యాయములు మితమైనవి, అనిత్యమైనవి మరియు మార్పు చెందునవి కాగా దేవుని నీతి న్యాయములు అమితమైనవి, నిత్యమైనవి మరియు మార్పు చెందనివి.

దేవుని న్యాయము యొక్క గుణము లేఖనములో తరచుగా ఆయన పరలోక సింహాసనము ఎదుట జరుగు తీర్పులతో అనుబంధం కలిగియున్నది. 1 పేతురు 1:17లో వ్రాయబడియున్నట్లు, "పక్షపాతము లేకుండ క్రియలనుబట్టి ప్రతివానిని తీర్పుతీర్చు" తండ్రి మనకు ఉన్నాడు. రోమా. 2:5-6 ప్రకారం, "న్యాయమైన తీర్పు[తో] . . . ఆయన ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును." మరియు దేవుని తీర్పులు ఎల్లప్పుడూ సత్యములు గనుక, రోమా. 9:14లో పౌలు ఇలా ప్రశ్నిస్తున్నాడు, "దేవునియందు అన్యాయము కలదా?" దీనికి జవాబిస్తు అంటాడు, "అట్లనరాదు!" "ఆయన కార్యము సంపూర్ణము ఆయన చర్యలన్నియు న్యాయములు ఆయన నిర్దోషియై నమ్ముకొనదగిన దేవుడు," అని ద్వితీ. 32:4లో మోషే ప్రకటిస్తున్నాడు. కాబట్టి, యోహాను 17:25లో యేసు ఆయన పరలోకపు తండ్రిని "నీతి స్వరూపుడవగు" — లేక న్యాయము — "తండ్రీ" అని పిలచుట ఆశ్చర్యము కలిగించదు.

క్రమబద్ధ వేదాంతవేత్తలు రెండు ముఖ్యమైన విభాగముల మీద దృష్టిని ఉంచుట ద్వారా దేవుని న్యాయమును పరిగణించారు: దేవుని యొక్క నీతిగల ప్రతిఫలములు మరియు ఆయన నీతిగల దండనలు.

ఒకవైపు, నీతిమంతులకు నీతిగల ప్రతిఫలములు ఇచ్చుట దేవుని స్వభావమైయున్నది. కీర్తనలు 58:11లో ఇలా వ్రాయబడియున్నది, "నిశ్చయముగా నీతిమంతులకు ఫలము కలుగుననియు [ఎందుకంటే] నిశ్చయముగా న్యాయము తీర్చు దేవుడు లోకములో నున్నాడు . . ." 2 తిమోతి 4:8లో ఈ క్రింది విధముగా మాట్లాడినప్పుడు పౌలు క్రీస్తులో నీతిమంతులుగా తీర్చబడినవారు పొందు నీతిని సంబోధించుచున్నాడు, "ఇకమీదట నా కొరకు నీతికిరీట ముంచబడియున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అనుగ్రహించును." నీతిగా ఉండుటకు ప్రతిఫలము లేదని కొన్నిసార్లు అనిపించవచ్చు. కాని, దేవుడు ఆయన న్యాయములో అమితమైనవాడు, నిత్యమైనవాడు మరియు మార్పులేనివాడు గనుక దేవుని యొక్క నీతిగల ప్రతిఫలములను గూర్చి మనము నిశ్చయత కలిగియుండవచ్చు.

మరొక వైపు, చెడుకు న్యాయమైన శిక్షను విధించుట కూడా దేవుని స్వభావమైయున్నది. ". . . దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచు వారికి శ్రమయు, శ్రమపొందుచున్న మీకు మాతోకూడ విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే" అని 2 థెస్స. 1:6-8లో పౌలు తెలియజేశాడు. మరియు అపొ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

17:31లో పౌలు పశ్చాత్తాపమునకు పిలచియున్నాడు ఎందుకంటే, "తాను [దేవుడు] నియమించిన మనుష్యునిచేత నీతి ననుసరించి భూలోకమునకు తీర్పుతీర్చ బోయెడి యొక దినమును నిర్ణయించియున్నాడు." వాస్తవానికి, పాపమునకు దేవుడు ఇచ్చు నీతిగల దండన బైబిలు విశ్వాసమునకు పునాదిగా ఉన్నది. రోమా. 3:26లో పౌలు వివరించినట్లుగా, దేవుడు "నీతిమంతుడును నీతిమంతునిగా తీర్చువాడు" కూడా ఎందుకంటే నమ్మువారందరి కొరకు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తము న్యాయము యొక్క అవసరతను పూరించింది. ఆయన నీతిగల దండనలలో దేవుని యొక్క అమితమైన, నిత్యమైన మరియు మార్పుచెందని న్యాయము ఎలా వ్యక్తపరచబడినదో ఇవి మరియు ఇతర లేఖన భాగములు తెలియజేస్తున్నాయి.

దేవుని ఉనికి జ్ఞానము, శక్తి, పరిశుద్ధత మరియు న్యాయము తరువాత *షార్టర్ కేటకిజం* దేవుని యొక్క మంచితనమును గూర్చి మాట్లాడుతుంది.

## మంచితనము

అనేక విధములుగా, మంచితనము వ్యాప్తి చెందు గుణము ఎందుకంటే లేఖనములు తరచుగా సృష్టిని మంచిది అని సంబోధిస్తాయి. ఆది. 1:31లో, దేవుడు సృష్టిని చూసి దానిని "మంచిది"గా ఎంచాడు. మరియు పౌలు ఈ దైవిక ప్రకటనను 1 తిమోతి 4:4లో పునరుద్ఘాటించాడు. సాధారణ పదములలో, హెబ్రీలో *తోవ్* (טוב) మరియు గ్రీకులో *అగతోస్* (ἀγαθός) అను పదములు ఒక వ్యక్తి లేక ఒక వస్తువు యొక్క ధృవీకరణను సూచిస్తాయి. కాబట్టి, సృష్టిలోని అనేక కోణములను "మంచి" అని సరిగా వర్ణించవచ్చు. అవును, సృష్టిలోని మంచితనము మితమైనది, అనిత్యమైనది మరియు మార్పు చెందునది. కాని, భిన్నముగా, దేవుని యొక్క మంచితనము అమితమైనది, నిత్యమైనది మరియు మార్పులేనిది.

దేవుడు "మంచివాడని" లేఖనములు చెప్పినప్పుడు, ఆయన అమితముగాను, నిత్యముగాను మరియు మార్పులేని విధముగాను ధృవీకరణకు యోగ్యుడని వాటి అర్థము. ఇప్పుడు, ఈ విధముగా చెప్పుట ద్వారా, దేవుడు ఆయనకు వెలుపల చేయవలసిన ఏ విధమైన మంచి యొక్క అవసరత లేదని మనము గమనించాలి. దేవుడు స్వయంగా మంచికి నిర్వచనముగా ఉన్నాడు. *బెల్జిక్ కన్ఫెషన్* యొక్క మొదటి వ్యాసము చెప్పునట్లు, దేవుడు "మంచివాడు, మరియు సమస్త మేలుల యొక్క ఉప్పొంగు ఊట."

క్రమబద్ధ వేదాంతశాస్త్రములో, దేవుని మంచితనము అనేక సుపరిచితమైన బైబిలు బోధనలతో అనుబంధపరచబడింది. కాని రెండు ముఖ్యమైన విభాగములలో ఆలోచించుట సహాయకరముగా ఉంటుంది: దేవుని యొక్క ప్రత్యక్ష మంచితనము మరియు దేవుని యొక్క పరోక్ష మంచితనము.

ఒకవైపు, దేవుని యొక్క ప్రత్యక్ష మంచితనమును గూర్చి మనము మాట్లాడునప్పుడు, ఆయన సృష్టి పట్ల ఆయన కలిగియున్న కనికరము, కరుణ, ప్రేమ మరియు ఓర్పులో కనిపించు దేవుని మంచితనమును మనము జ్ఞాపకముంచుకుంటాము. ఉదాహరణకు, కీర్తనలు 34:8 దేవుని కనికరము మంచితనము యొక్క రుజువు అని చెబుతూ ఇలా సెలవిస్తుంది, "యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి." నిర్గమ. 33:19లో దేవుని మంచితనము ఆయన కరుణ మరియు దయతో ముడిపడియున్నది మరియు అక్కడ దేవుడు మోషేతో ఇలా సెలవిచ్చుచున్నాడు, "నా

మంచితనమంతయు నీ యెదుట కనుపరచెదను; . . . నేను కరుణించువాని కరుణించెదను, ఎవనియందు కనికరపడెదనో వానియందు కనికరపడెదననెను." కీర్తనలు 25:7 దేవుని ప్రేమ ఆయన మంచితనములో నుండి ప్రవహిస్తుంది అని మాట్లాడుతూ ఇలా సెలవిస్తుంది, "యెహోవా నీ కృపనుబట్టి నీ దయచొప్పున నన్ను జ్ఞాపకములో ఉంచుకొనుము."

కీర్తనలు 23:6; కీర్తనలు 73:1; కీర్తనలు 145:9, 15-16; మరియు మార్కు 10:18 వంటి లేఖన భాగములు కూడా దేవుని యొక్క మంచితనము వైపు అనేక విధాలుగా చూపిస్తాయి. అయితే దేవుని యొక్క అమితమైన, నిత్యమైన మరియు మార్పు చెందని మంచితనము క్రీస్తు కొరకు మరియు క్రీస్తులో ఉన్న వారందరి పట్ల ఆయన కలిగియున్న నిత్యమైన ప్రేమలో అత్యంత ప్రత్యక్షముగా కనుపరచబడినది. ఎఫెసీ 1:4-6లో పౌలు చెబుతున్నట్లు:

> తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయాసంకల్పముచొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని . . . (ఎఫెసీ 1:4-6).

ఈ వచనము యొక్క నేపథ్యము మనకు స్పష్టము చేయుచున్నట్లు, కుమారత్వములోనికి మన దత్తతు సృష్టికి మునుపు నుండి దేవుడు మన పట్ల కలిగియున్న ప్రేమ, అనగా దేవుని ప్రేమ ద్వారా కలిగినది. మరియు ఆయన ప్రజల పట్ల దేవుడు కలిగియున్న నిత్య ప్రేమ క్రీస్తులో, అనగా ఆయన ప్రేమించువానిలో కలుగుతుంది. క్రీస్తులో ఉన్నవారికి దేవుని ప్రేమ కుమారుని పట్ల తండ్రి కలిగియున్న అమితమైన, నిత్యమైన మరియు మార్పులేని ప్రేమలో నాటబడియున్నది.

> దేవుడు మన పట్ల కలిగియున్న ప్రేమను గూర్చి బైబిలు మనకు అనేక విషయములను తెలియజేస్తుంది. దేవుడు మనలను అనేక విధములుగా ప్రేమించుచున్నాడు, మరియు మన పట్ల ఆయన ప్రేమను అనేక విధములుగా కనుపరచుచున్నాడు. అయితే, దేవుడు ఆయన ప్రేమను నిశ్చయాత్మకముగాను మరియు అత్యున్నతముగాను మన కొరకు ఆయన ఏకైక కుమారుని పంపుటలో చూపాడని బైబిలు స్పష్టముగా తెలియజేస్తుంది. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను . . . తన అద్వితీయ కుమారుని అనుగ్రహించెను" అని యోహాను 3:16 తెలియజేస్తుంది. లోకమును రక్షించుటకు ఆయన సొంత కుమారుని ఇచ్చుటలో దేవుని ప్రేమ అత్యంత ఉన్నతముగా వ్యక్తపరచబడింది. కాని మనము అక్కడే ఆగిపోకూడదు ఎందుకంటే, దేవుని ప్రేమ ఆయన కుమారుడు మన కొరకు చేసిన కార్యములో కూడా వ్యక్తపరచబడింది. మన పాపముల కొరకు బలియగుటకు ఆయన కుమారుడు ఈ లోకమునకు వచ్చాడు. వాస్తవానికి, మనము దేవుని ప్రేమించలేదుగాని, దేవుడు మనలను ప్రేమించాడు మరియు మన పాపముల యొక్క ప్రాయశ్చిత్తము కొరకు ఆయన కుమారుని మన కొరకు పంపాడు... కాబట్టి, ఇది మనలను ప్రోత్సహించాలి. వాస్తవానికి, పౌలు రోమా 8లో ఈ బిందువును గూర్చి మాట్లాడుతు ఈ మాటలతో మనలను ప్రోత్సహిస్తున్నాడు, "తన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> **సొంతకుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు?" ఈ విధముగా, దేవుడు నిశ్చయముగాను ఉన్నతముగాను మరియు అత్యుత్తమముగాను ఆయన కుమారుని ఇచ్చుటలో ఆయన ప్రేమను మనకు కనుపరచాడు. కాబట్టి, మనము ఆయనను విశ్వసించాలి మరియు ఆయన మనలను నిజముగా ప్రేమించుచున్నాడని నిశ్చయత కలిగియుండాలి.**
>
> — డా. బ్రాండన్ డి. క్రో

మరొక వైపు, దేవుని యొక్క పరోక్ష మంచితనము మీద దృష్టి పెట్టుట ద్వారా కూడా లేఖనము దేవుని మంచితనము యొక్క అమితమైన, నిత్యమైన మరియు మార్పు చెందని స్వభావము వైపు మన దృష్టిని ఆకర్షిస్తుంది. ఆయన సృష్టిని శ్రమలు మరియు సమస్యలు తాత్కాలికముగా చుట్టుముట్టినప్పటికీ, దేవుడు మంచితనమును మరలా జరిగిస్తాడనే నిశ్చయత ఇక్కడ మనకు కలుగుతుంది. ఈ సృష్టిలో చెడు ఉనికిలో ఉండుట దేవుని యొక్క మంచితనమును నమ్ముటకు ఒక ముఖ్యమైన ఆటంకముగా ఉన్నది. అయితే దేవుని మంచితనము యొక్క పూర్ణత చెడులో నుండి కూడా మేలును కలిగించగలదనే నిశ్చయతను బైబిలు రచయితలు ఇచ్చారు. ఉదాహరణకు, కష్టమైన సమస్యలు మన మంచి కొరకే అని యాకోబు 1:17 తెలియజేస్తుంది ఎందుకంటే, "శ్రేష్ఠమైన ప్రతియీవియు సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును." మరియు రోమా. 8:28లో పౌలు రోమా క్రైస్తవులకు నిశ్చయతను ఇచ్చినట్లు, "దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము."

దేవుని ఉనికి, జ్ఞానము, శక్తి, పరిశుద్ధత, నీతి మరియు మంచితనమునకు సంబంధించిన బైబిలు దృష్టికోణములను విశ్లేషించిన తరువాత, ఇప్పుడు మనము దేవుని యొక్క సత్యమును చూడబోతున్నాము. ఇది వెస్ట్మిన్స్టర్ *షార్టర్ కేటకిజంలో* ఇవ్వబడిన వ్యాప్తి చెందు గుణములలో చివరిది.

## సత్యము

అనేక విధములుగా సత్యము వ్యాప్తి చెందు గుణమని బైబిలు మరియు సాధారణ ప్రత్యక్షత స్పష్టముగా తెలియజేస్తున్నాయి. దేవుని యొక్క హేతువాద మరియు నైతిక స్పష్టములు సత్యము, నిజాయితీ, నమ్మకత్వము మరియు విశ్వాస్యత కలిగినవిగా ఉండవచ్చు. దేవుని సత్యము అనే భావన *అమన్* (*אָמַן*) అను క్రియతో ముడిపడియున్న హెబ్రీ పదముల గుంపు నుండి వెలువడుతుంది, మరియు ఇది చాలా సార్లు "నిశ్చయత కలిగియుండుట," "నిర్ధారించబడుట" లేక "సత్యము" అని అనువదించబడుతుంది, మరియు సుపరిచిత పదమైన *చెసెద్* (*חֶסֶד*) నుండి వెలువడుతుంది, దీనిని తరచుగా "నమ్మకత్వము" లేక "కృప" అని అనువదిస్తారు. ఈ భావాన అనేది క్రొత్త నిబంధన గ్రీకు పదములైన *అలెతియ* (*ἀλήθεια*) మరియు పిస్టిస్ (*πίστις*) నుండి కూడా వెలువడుతుంది. ఈ బైబిలు పదములు ప్రామాణికత, సత్యము, ఆధారయోగ్యత, మరియు నమ్మకత్వమును గూర్చి మాట్లాడతాయి. దేవుని స్పష్టములు మితముగాను, అనిత్యముగాను మరియు మార్పుచెందు విధముగా మాత్రమే ఈ

గుణములను వ్యక్తపరచగలవు. భిన్నముగా, దేవుని సత్యము అమితమైనది, నిత్యమైనది మరియు మార్పులేనిది. పౌలు రోమా. 3:4లో ఈ విధముగా చెప్పినప్పుడు దేవుని సత్యము యొక్క పోల్చదగని గుణమును వ్యక్తపరచాడు:

> ప్రతి మనుష్యుడును అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాక తీరడు (రోమా. 3:4).

చాలా వరకు, క్రమబద్ధ వేదాంతవేత్తలు దేవుని యొక్క ఈ గుణమును రెండు ముఖ్యమైన విధాలుగా ఉద్ఘాటించారు. దేవుడు సత్యము యొక్క నమ్మకమైన ఆధారముగా ఉన్నాడు, మరియు ఆయన వాగ్దానముల పట్ల ఆయన నమ్మదగినవాడు.

ఒక వైపు, సత్యము యొక్క నమ్మకమైన ఆధారముగా దేవుడు ఘనపరచబడతాడు. కీర్తనలు 119:43లో, కీర్తనకారుడు లేఖనములను దేవుని "సత్యవాక్యము" అని పిలచాడు. అదే కీర్తన 142వ వచనములో, "నీ ధర్మశాస్త్రము కేవలము సత్యము" అని నిశ్చయతతో ప్రకటించాడు. కీర్తనలు 25:5వ వచనము, "నన్ను నీ సత్యము ననుసరింపజేసి నాకు ఉపదేశము చేయుము" అని దేవునికి చేసిన ప్రార్థనయైయున్నది. యోహాను 8:32లో, ఆయన బోధను వారు హత్తుకొనిన యెడల వారు "సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము [వారిని] స్వతంత్రులనుగా చేయునని" యేసు వివరించాడు. యోహాను 16:13లో, "సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును" అని క్రీస్తు అపొస్తులులకు వాగ్దానము చేశాడు. మరియు యోహాను 17:17లో, యేసు తండ్రికి ఇలా ప్రార్థించాడు, "సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము" ఈ విధముగాను మరియు అనేక విధములుగాను, దేవుడు ఆయన సత్యమును బయలుపరచినప్పుడు, నమ్మకముగాను సత్యునిగాను ఉండుట ఆయన స్వభావము కాబట్టి అది పూర్తిగా ఆధారయోగ్యమైనదని లేఖనములు స్పష్టము చేస్తాయి.

మరొక వైపు, దేవుడు ఆయన వాగ్దానముల పట్ల అమితముగాను, నిత్యముగాను మరియు మార్పులేని విధముగాను సత్యుడై లేక నమ్మకమైనవాడై యున్నాడు. ఆయన వాగ్దానములన్నియు నెరవేర్చుటకు మనము దేవుని మీద ఆధారపడవచ్చు. ఇక్కడ మనము కొంచెం జాగ్రత్తగా ఉండాలి. లేఖనములో అనేకసార్లు వాగ్దానముగా *కనిపించునవి* వాస్తవానికి దేవుడు కొన్ని షరతులతో ఇచ్చుచున్న ఒక ప్రతిపాదన లేక హెచ్చరిక కావచ్చు. ఇవ్వబడిన షరతులు పూరింపబడనియెడల, దేవుని ప్రతిపాదన లేక హెచ్చరిక నెరవేరదు. తీతు 1:2లో పౌలు వ్రాస్తున్నట్లు, "దేవుడు అబద్ధమాడడు." దేవుడు వాగ్దానము చేస్తే, దానిని ఆయన నెరవేర్చుతాడు. సంఖ్యా. 23:19; కీర్తనలు 33:4; హెబ్రీ 6:18 మరియు అనేక వాక్యభాగములు సమస్త వాగ్దానములను దేవుడు నమ్మకముగా నెరవేర్చు విషయమును గూర్చి మాట్లాడతాయి. కాబట్టి ప్రకటన 3:14లో మహిమపరచబడిన క్రీస్తును, "నమ్మకమైన సత్యసాక్షియు దేవుని సృష్టికి ఆదియునైనవాడు" అని పరిచయం చేయుట ఆశ్చర్యం కలిగించదు.

దేవుని సిద్ధాంతములోని ఈ కోణమును గూర్చిన అనేక విషయములలో మనము కొన్ని విషయములను మాత్రమే చూశాము. దేవుని యొక్క వ్యాప్తి చెందని గుణములను గూర్చి మనము నేర్చుకొనుచుండగా మనము పరిగణించవలసిన బైబిలు దృష్టికోణముల యొక్క వైశాల్యమును *వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం* మనకు ఇస్తుంది. మనము చూసినట్లు, లేఖనములు కేవలం కొన్ని

మార్గములలో మాత్రమే గాక ప్రతి మార్గములోను దేవుడు అమితమైనవాడని, నిత్యుడని మరియు మార్పులేనివాడని బోధించుచున్నాయి. ఆయన సారము యొక్క ప్రతి కోణము కూడా సరిపోల్చలేనిది. మరియు ఈ విధముగా, దేవుని యొక్క ప్రతి గుణము వ్యాప్తిచెందని గుణమైయున్నది.

## ముగింపు

ఈ పాఠంలో, దేవుడు ఆయన సృష్టికి వేరుగా ఉన్న రెండు ముఖ్యమైన మార్గములను మనము చూశాము. మొదటిగా, దేవుని వ్యాప్తి చెందని గుణముల యొక్క గుర్తింపును గూర్చి మనం అధ్యయనం చేశాము. ఆయన పూర్ణతలను గుర్తించుటకు బైబిలు పునాదులు, ఈ విభాగములో ఇవాంజెలికల్ క్రైస్తవులు కలిగియున్న వేదాంతశాస్త్ర వ్యత్యాసమును, మరియు ఈ గుణములను గుర్తించుటకు అవసరమైన బైబిలు దృష్టికోణముల యొక్క వైశాల్యమును మనము చూశాము. బైబిలు పునాది, ఇవాంజెలికల్ క్రైస్తవుల మధ్య ఉన్న వేదాంతశాస్త్ర వ్యత్యాసము, మరియు ఈ ప్రక్రియలను అన్వేషించుచుండగా మనము పరిగణించవలసిన బైబిలు దృష్టికోణముల యొక్క శ్రేణిని దృష్టిలో ఉంచుకొని దేవుని వ్యాప్తి చెందని గుణములను దేవుని ఇతర పూర్ణతలతో సమాకలన చేయు ప్రక్రియను కూడా మనము పరీక్షించాము.

చాలా సార్లు, దేవుని యొక్క వ్యాప్తి చెందని గుణములను గూర్చి జాగ్రత్తగా ఆలోచించుటలో గల ప్రాముఖ్యతను క్రీస్తు అనుచరులు గుర్తించరు. కాని, దేవుడు ఆయన సృష్టికి వేరుగా ఉన్న విధానములను గూర్చి మనము కలిగియున్న నమ్మకములు క్రైస్తవ విశ్వాసమునకు ఎంత ప్రాముఖ్యమైనవంటే, అవి మన సిద్ధాంతములు, ఆచారములు మరియు వైఖరుల మీద ప్రభావం చూపుతాయి. క్రైస్తవ సిద్ధాంతము యొక్క అనేక స్తంభములు దేవుని వ్యాప్తి చెందని పూర్ణతల యొక్క అవగాహన మీద ఆధారపడియుంటాయి. మన అనుదిన కార్యకలాపాలు కూడా ఈ సత్యముల ద్వారా నియంత్రించబడతాయి. మరియు దేవుని ఎదుట వినయము, నిశ్చయత, ఆనందము మరియు ఆరాధన వంటి మన వైఖరులు దేవుని గూర్చిన వేదాంతశాస్త్రములోని ఈ కోణము మీద మనము కలిగియున్న నమ్మకము ద్వారా లోతుగా ప్రభావితము చేయబడతాయి. దేవుని యొక్క వ్యాప్తి చెందని గుణములను గూర్చి లేఖనములు బోధించు విషయములను అర్థము చేసుకొనుట క్రీస్తులో ప్రతి విధమైన నమ్మకమైన సేవ చేయుటకు మనలను సిద్ధపరుస్తాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.